

2లో

## ఆవిరవుతున్న అన్నదాత ఆశలు

కురవని ఆశించిన వర్షాలు
ప్రత్యామ్నాయ మార్గాలపై అన్నదాత ఫోకస్
ముమ్మరంగా బోర్ల నిర్మాణం
పెరగనున్న విద్యుత్ వాడకం.. పెరుగుతున్న పెట్టుబడి.. రుణాలు ఇవ్వాలని రైతన్న డిమాండ్


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 30, జూన్ 2026 16 పేజీలు






# భరోసా ఎక్కడ..?

### బకాయిలెప్పుడు..?

పెండింగ్ రైతు భరోసాపై ఆశలు వదులుకోవాల్సిందేనా.. స్పష్టతనివ్వని ప్రభుత్వం
2024 వానకాలం సీజన్ పూర్తిగా ఎగనామమే
యాసంగి 2024,2025 సీజన్లో పెట్టుబడి సాయం అసంపూర్తిగానే
కోట్లల్లో పేరుకుపోతున్న పెండింగ్ రైతు భరోసా నిధులు
నేడు విడుదల చేసే నిధులతో కలిపి విడుదల చేసేనా
రూ.3,769.71 కోట్ల నిధులు విడుదల చేసినా...
ఇంకా కోట్ల రూపాయల పెట్టుబడి సాయం పెండింగ్
కొత్త విడతపై రైతుల ఆశలు...
పాత బకాయిలపై ప్రభుత్వ మోనం

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త: రైతులకు సాగు పెట్టుబడి భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం వేలాది మంది రైతులకు నిరీక్షణ పథకంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంటల సాగుకు ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ కావాల్సి ఉండగా, 2024 వానాకాలం నుంచి 2025 యాసంగి వరకు అర్హులైన అనేక మంది రైతులకు నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొత్త విడత రైతు భరోసా నిధుల విడుదలపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ, పాత బకాయిలు కూడా ఒకేసారి చెల్లిస్తారా? లేక కొత్త విడతకే పరిమితమవుతారా? అనే ప్రశ్న జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

2లో

హ్యాం రోడ్లతో మారుతున్న

# రూపురేఖలు..

రోడ్ల అభివృద్ధికి సూచికలు
బీఆర్ఎస్ హయంలో రోడ్ల అభివృద్ధిని విస్మరించింది
బహిరంగ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు
రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ, జూన్ 29, ప్రభాతవార్త : హ్యాం రోడ్లుతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలోని ప్రకాశం బజార్ లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాల యం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డికి విషెస్ తెలిపారు. అనం తరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రోడ్లు అభివృద్ధి చెందితే పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతా యని, పరిశ్రమలు ఏర్పడడానికి అవకాశం ఉంటుం దన్నారు.

2లో

# తల్లిని హత్య చేసి....

తాను ఉరేసుకున్న కుమారుడు
పెద్దరావులపల్లిలో జంట మృతులతో విషాదం
కుటుంబ కలహాలు, మద్యం మత్తే దారుణానికి కారణమా..?

భూదాన్ పోచంపల్లి, జూన్ ప్రభాత వార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామంలో చోటుచేసు కున్న తల్లి–కొడుకు మృతుల ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుటుంబ కలహాలు, మద్యం మత్తు కలిసి ఓ కుటుంబాన్ని ఛిన్నా భిన్నం చేసిన ఈ విషాద ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.





3లో

# భరోసా ఎక్కడ..?

బకాయిలెప్పుడు..?

పెండింగ్ రైతు భరోసాపై ఆశలు వదులుకోవాల్సిందేనా

స్పష్టతనివ్వని ప్రభుత్వం

2024 వానాకాలం సీజన్ పూర్తిగా ఎగనామమే

యాసంగి 2024,2025 సీజన్లో పెట్టుబడి సాయం అసంపూర్తిగానే

కోట్లల్లో పేరుకుపోతున్న పెండింగ్ రైతు భరోసా నిధులు

నేడు విడుదల చేసే నిధులతో కలిపి విడుదల చేసేనా

రూ.3,769.71 కోట్ల నిధులు విడుదల చేసినా...

ఇంకా కోట్ల రూపాయల పెట్టుబడి సాయం పెండింగ్

కొత్త విడతపై రైతుల ఆశలు...

పాత బకాయిలపై ప్రభుత్వ మౌనం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** రైతులకు సాగు పెట్టుబడి భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం వేలాది మంది రైతులకు నిరీక్షణ పథకంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంటల సాగుకు ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ కావాల్సి ఉండగా, 2024 వానాకాలం నుంచి 2025 యాసంగి వరకు అర్హులైన అనేక మంది రైతులకు నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొత్త విడత రైతు భరోసా నిధుల విడుదలపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ, పాత బకాయిలు కూడా ఒకేసారి చెల్లిస్తారా? లేక కొత్త విడతకే పరిమితమవుతారా? అనే ప్రశ్న జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. జిల్లా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం 2018 నుంచి ఇప్పటివరకు రైతు బంధు, అనంతరం రైతు భరోసా పథకాల కింద జిల్లాలో మొత్తం 15 విడతలుగా రూ.3,769.71 కోట్ల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమైంది. అయితే ప్రతి విడతలో కొంతమంది రైతులు సాంకేతిక కారణాలు, భూ రికార్డుల సమస్యలు, ఈకేవైసీ, ఆధార్‌బ్యాంకు అనుసంధానం, వారసత్వ భూముల నమోదు వంటి కారణాలతో చెల్లింపులకు దూరమయ్యా రు. దీంతో బకాయిల సంఖ్య ఏడాది నుంచి ఏడాదికి పెరుగుతూ వస్తోంది. 2024 వానాకాలం సీజన్‌లో ఆలస్యంగా కురిసిన వర్షాలు, పెరిగిన సాగు వ్యయం, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరల పెరుగుదల రైతులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ప్రభుత్వం నుంచి రైతు భరోసా వస్తుందనే ఆశతో అనేక మంది రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి సాగు ప్రారంభించారు. అయితే పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడంతో నెలవారీ అధిక వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. వానాకాలం బకాయిలు పూర్తిగా పరిష్కారం కాకముందే 202425 యాసంగి ప్రారంభమైంది. అనంతరం 2025 యాసంగి కూడా ముగిసినా, పలువురు రైతులకు రెండు సీజన్లకు సంబంధించిన పెట్టుబడి సాయం ఇప్పటికీ పూర్తిగా అందలేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రతి విడత నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించినప్పుడల్లా రైతులు బ్యాంకులకు వెళ్లి ఖాతాలు పరిశీలించడం, డబ్బులు జమ కాకపోతే నిరాశతో తిరిగి రావడం జిల్లాలో సాధారణ దృశ్యం గా మారింది. అధికారులు మాత్రం భూ రికార్డుల సవరణలు, ఈకేవైసీ పూర్తి కాకపోవడం, ఆధార్‌బ్యాంకు లింకేజీ సమస్యలు, వారసత్వ నమోదు పెండింగ్, సాంకేతిక లోపాల వల్ల చెల్లింపులు నిలిచిపోయాయని వివరిస్తు న్నారు. అయితే రైతు సంఘాలు ఈ వాదనను తోసిపుచ్చుతున్నాయి. సాగు చేస్తున్న అర్హులైన ప్రతి రైతుకు ఎలాంటి ఆలస్యం లేకుండా పెట్టుబడి సాయం అందించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. బ్యాంకు రుణాలు అందని రైతులు ప్రైవేట్ అప్పులపైనే ఆధారపడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, కూలీల వేతనాలు, ట్రాక్టర్ అద్దెలు, డీజిల్ ధరలు పెరగడంతో ఒక్క ఎకరా సాగు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఈ పరిస్థితు ల్లో రైతు భరోసా ఆలస్యం రైతు కుటుంబాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు.

మరోవైపు జిల్లాలో రైతు భరోసా పెండింగ్‌కు సంబంధించి సమగ్ర సమాచారం బహిరంగంగా అందుబాటులో లేకపోవడం రైతుల్లో అనుమానాలకు తావిస్తోంది. ఎంతమంది రైతులకు బకాయిలు ఉన్నాయి? మొత్తం పెండింగ్ ఎం? ఏ మండలాల్లో, ఏ గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు చెల్లింపులకు నోచుకోలేదు? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని రైతు సంఘాలు కోరుతున్నా యి. మండలాల వారీగా పెండింగ్ జాబితాలను ప్రకటిస్తే పారదర్శకత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం విడుదల కానున్న రైతు భరోసా విడతలో 2024 వానాకాలం, 202425 యాసంగి, 2025 యాసంగి సీజన్లకు సంబంధించిన పెండింగ్ మొత్తాలను కూడా ఒకేసారి విడుదల చేస్తే జిల్లాలో వేలాది మంది రైతులకు ఊరట లభించే అవకాశం ఉంది. లేదంటే కొత్త విడతలు విడుదలవుతున్నా పాత బకాయిలు అలాగే కొనసాగుతాయనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.రైతు భరోసా పథకం అసలు ఉద్దేశం రైతుకు సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి అందించడం. కానీ పంట పూర్తయ్యాక లేదా తదుపరి సీజన్‌లో నిధులు జమైతే పథకం ప్రయోజనం గణనీయంగా తగ్గిపోతుంది. సకాలంలో పెట్టుబడి సాయం అందితేనే రైతు అప్పుల భారం తగ్గి, ఉత్పత్తి వ్యయాన్ని సమర్థంగా నిర్వహిం చగలడని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ప్రతి రైతు నోట వినిపిస్తు న్న ప్రశ్న ఒక్కటే,కొత్త విడత రైతు భరోసా నిధులతో పాటు పాత బకాయిల ను కూడా ప్రభుత్వం విడుదల చేస్తుందా?ఈ ప్రశ్నకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం వచ్చే వరకు వేలాది మంది రైతుల నిరీక్షణ కొనసాగనుంది.

## హ్యాం రోడ్లతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయి

రోడ్ల అభివృద్ధికి సూచికలు

బీఆర్ఎస్ హయంలో రోడ్ల అభివృద్ధిని విస్మరించింది

బహిరంగ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, జూన్ 29, ప్రభాతవార్త :** హ్యాం రోడ్లతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలోని ప్రకాశం బజార్ లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డికి విషెస్ తెలిపారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రోడ్లు అభివృద్ధి చెందితే పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. దీంతో స్థానిక యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే హం ప్రాజెక్టుకు నల్గొండ జిల్లాలోని కనగల్ మండల కేంద్రంలో



పైలాన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మినిస్టర్ గా తాను రెండు సంవత్సరాల కాలంలోనే రూ.7,110 కోట్ల ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేయించుకుని రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా సిఆర్ఐ కింద జంక్షన్లు, సీసీ రోడ్లకు రూ.1900 వందల కోట్లను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కలిసి మంజూరు చేయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రెండు రోజులలో మరోసారి ఢిల్లీకి వెళ్లి రోడ్ల కోసం మరో రూ.1000 కోట్లను మంజూరు చేయించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రోడ్ల అభివృద్ధికి రూ.2,500 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. విజయవాడ హైదరాబాద్ ఫోర్ లైన్ కోసం టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. అదేవిధంగా రీజనల్ రింగ్ రోడ్డు టెండర్లు పిలవడం జరిగిందని, జూలై 6న టెండర్లు జరుగుతాయన్నారు. రూ.11 వేల కోట్లతో ఈ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. రూ.13 వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను ఫైనల్ చేసి పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధికి సూచికలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ పరిశ్రమ పెట్టాలన్న రోడ్లు అభివృద్ధి చెందాలన్నారు. దీంతో స్థానిక యువతకు నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. రూ.26 వేలకోట్లతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా, రూ.40 వేల కోట్లతో నేషనల్ హైవే రోడ్ల పనులు జరుగుతున్నా యన్నారు. గుర్రంపూడు దాటిన తర్వాత 3 కిలోమీటర్ల పక్క నుంచి గ్రీన్ ఫీల్డ్ సిటీ హైవే బందర్ వయా అమరావతి వరకు డిపిఆర్ పూర్తయి టెండర్ స్టేజ్ లో ఉందన్నారు. మన్ననూర్శ్రీశైలం 52 కిలోమీటర్ల ఎలివేటర్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మూడు నెలల్లో డిపిఆర్ ఫైనల్ అయితే క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం అయిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సభ విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఊహించని రీతిలో బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ,కనగల్, తిప్పర్తి మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పాశం రామ్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పాదం అనిల్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆవిరవుతున్న అన్నదాత ఆశలు

కురవని ఆశించిన వర్షాలు

ప్రత్యామ్నాయ మార్గాలపై అన్నదాత ఫోకస్

ముమ్మరంగా బోర్ల నిర్మాణం

పెరగనున్న విద్యుత్ వాడకం.. పెరుగుతున్న పెట్టుబడి

రుణాలు ఇవ్వాలని రైతన్న డిమాండ్

**ప్రభాతవార్త, నడిగూడెం** మృగశిర కార్తె ప్రవేశించి 20 రోజులు గడిచిన ఆశించిన వర్షాలు కురవలేదు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో విస్తరించినప్పటికీ వర్షాలు మాత్రం దోబూచులాడుతున్నాయి. గంటసేపు భారీ వర్షం కురిసిన తర్వాత వాతావరణం తిరిగి పొడిగా మారుతుంది. ఎండ వస్తుంది. దీంతో వర్షం కురిసి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. భూమిపై నిల్వ ఉన్న వర్షపు నీరు ఎండకు కొద్దిసేపట్లోనే ఆవిరి అవుతుంది. ఈ క్రమంలో వానాకాలం సాగుపై రైతన్న పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరవుతున్నాయి. ఎండ తీవ్రత, ఉక్క పోత కొనసాగుతుంది. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురిసే పరిస్థితి కనిపించడం లేదని వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని భావించిన రైతన్న వానాకాలం సాగుకు ప్రత్యామ్నాయ మార్గాలపై ఫోకస్ పెట్టారు. ఆయకట్టు పరిధిలో సైతం బోర్ల నిర్మాణం చేపట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ముమ్మరంగా బోర్ల నిర్మాణం చేపట్టారు. సాగర్ ప్రాజెక్టుకు పెద్దగా వరద వస్తున్నట్లు దాఖలాలు లేకపోవడంతో పరిస్థితులను గమనించిన రైతన్న పంటల సాగుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ బోర్ల నిర్మాణం చేస్తున్నారు. గ్రామాల్లో రైతులకు వ్యవసాయమే జీవనోపాధి. ఈ క్రమంలో వర్షాలు కురవక పోతే తమ పరిస్థితి ఏంటా అని ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ భూములను పడవ పెట్టకుండా బోర్ల నిర్మాణం చేపట్టి పంటల సాగు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. గత వారం రోజులుగా బోర్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతుంది. 20022004 సంవత్సరంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. తిరిగి ఆ విధమైన వర్షాభావ పరిస్థితులు ఎదురవుతాయా అనే సందేహంతో అన్నదాత అప్రమత్తమవుతున్నారు. ముందస్తు చర్యలు చేపట్టారు. ఆయకట్టు ప్రాంతాల్లో సైతం బోర్ల నిర్మాణము చేపడుతున్నారంటే వర్షాభావ పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. పెట్టుబడి కూడా పెరుగుతుంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో పాటు కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా పెరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోర్ల నిర్మాణము చేపడుతుండడంతో పెట్టుబడి మరింత పెరగనుంది. అన్నదాత ఆందోళన చెందుతున్నారు. కష్టపడ్డప్పటికీ ఫలితం దక్కుతుందా అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క బోరు నిర్మాణానికి సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు వస్తుంది. అప్పులు తెచ్చి మరి బోర్ల నిర్మాణము చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాలను నమ్ముకుంటే కుదరదనే ఉద్దేశంతోనే అన్నదాత జాగ్రత్త పడుతూ బోర్లు నిర్మిస్తూ పంటల సాగుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఇవే పరిస్థితులు కొనసాగితే పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన సాగు ప్రణాళిక ప్రకారం పంటల సాగు జరగదు. రూపొందించిన అంచనాలు తారుమారు కానున్నాయి. పంటల సాగు విస్తీర్ణం ఎకరాల సంఖ్య తగ్గుతుంది. ఇక మెట్ట పంటల సాగు చేయాల్సి వస్తుంది. వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లో రైతులకు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తున్నారు. కంది, పెసర, మినుము లు, వేరుశనగ, తదితర పంటలు రైతులు సాగు చేయనున్నారు. ఈ క్రమంలోనే వర్షాలు బాగా కురవాలని నాగార్జునసాగర్, మూసి, శ్రీశైలం తదితర ప్రాజెక్టులు నిండి పంటలకు పుష్కలంగా నీరు అందాలని అన్నదాత వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు. ఆలయాల్లో వర్షాలు కురవాలని పూజలు కూడా చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా బోర్ల నిర్మాణము చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం కూడా మరింత పెరుగుతుంది. అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో లో వోల్టేజ్ సమస్య కూడా ఏర్పడుతుంది. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం లేకపోలేదు. విద్యుత్ శాఖ సిబ్బందికి సమస్యలు పెరగనున్నాయి. వర్షా భావ పరిస్థితులను ఎదుర్కొని పంటలు సాగు చేసేందుకు రైతులు అప్పులు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులను సైతం సిద్ధం చేసుకున్నారు. బోర్ల నిర్మాణం చేపట్టి నారు మల్లు పోస్తున్నారు.ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. సహకార సంఘాల ద్వారా రుణాలను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నదాత కోరుతున్నారు. రెండు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఈ వానాకాలం అప్పులు చేయక తప్పదని రైతన్న వాపోతున్నారు. ప్రతి సంవత్సరం రైతులు ఏదో ఒక ప్రతిభంధకంతో నష్టపోతున్నారు. పంటలు చేతికి వచ్చే సమయానికి తుఫానులు, వరదలు రావడం పంట నష్టం వాటిల్లడంతో కోలుకోలేని దెబ్బ తగులుతుంది. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతున్నారు. వరుస ప్రతిబంధకాలతో అన్నదాత కోలుకోలేక పోతున్నారు. వరుణ దేవుడు కరుణిస్తే తప్ప రైతుల ఆశలు చిగురించ నున్నాయి.



# తల్లిని హత్య చేసి... తాను ఉరేసుకున్న కుమారుడు

### పెద్దరావులపల్లిలో జంట మృతులతో విషాదం

### కుటుంబ కలహాలు, మద్యం మత్తే దారుణానికి కారణమా..?





**భూదాన్ పోచంపల్లి, జూన్ ప్రభాత వార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామంలో చోటుచేసుకున్న తల్లి-కొడుకు మృతుల ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుటుంబ కలహాలు, మద్యం మత్తు కలిసి ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసిన ఈ విషాద ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వృద్ధ తల్లిని బండరాయితో హత్య చేసిన కుమారుడు, అనంతరం భయంతో అదే ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతులు సంగెం పోచమ్మ (69), ఆమె మూడో కుమారుడు సంగెం శ్రీనివాస్ (40)గా గుర్తించారు. శ్రీనివాస్ గత పదేళ్లుగా కుటుంబంతో కలిసి బోడుప్పల్‌లో నివసిస్తుండగా, ఆదివారం సాయంత్రం స్వగ్రామమైన పెద్దరావులపల్లికి వచ్చాడు. ఇంట్లో భార్యతో జరిగిన గొడవ తీవ్రరూపం దాల్చడంతో ఆమెపై దాడి చేసినట్లు సమాచారం. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య వెళ్లిపోవడంతో తీవ్ర ఆగ్రహం, మన స్తాపానికి గురైన శ్రీనివాస్ మద్యం సేవించి ఇంట్లో ఉన్న తల్లి పోచమ్మతో వాగ్వా దానికి దిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆవేశంలో కొబ్బరికాయలు కొట్టేందుకు ఉపయోగించే బండరాయితో తల్లి తలపై బలంగా మోదడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెంది నట్లు సమాచారం. అనంతరం తాను చేసిన పని తీవ్ర పరిణామాలకు దారితీస్తుందనే భయంతో శ్రీనివాస్ ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం తల్లి, కుమారుడు మృతదేహాలు కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో పెద్దరావులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో తల్లి, కుమారుడు మృతి చెందడం గ్రామస్తులను కలచివేసింది. కుటుంబ కలహాలు, మద్యానికి బానిస కావడం ఎంతటి విషాదాలకు దారితీస్తుందో ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల వాంగ్మూలాలను నమోదు చేస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉరివేసుకొని వివాహిత మృతి

**వలిగొండ జూన్ 29 ప్రభాత వార్త:**



ఉరి వేసుకుని వివాహిత మృతి చెందిన సంఘటన వలిగొండ పట్టణం లో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు వలిగొండ పట్టణానికి చెందిన దాసోజు వెంకటాచారి భార్య దాసోజురూప సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందినది. మృతురాలి భర్త వెంకటాచారి గోల్డ్ స్మిత్ గా పనిచేస్తూ జీవితం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తగా వెంకటాచారి ఇంటి నుండి పరారయ్యాడు. బంగారు ఆభరణాలు చేయడానికి వలిగొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అతనికి డబ్బులు ఇవ్వగా అతడు కనిపించకపోవడంతో నిత్యం ఇంటికి వెళ్లి మృతి ర్యాలీ రూప ను రోజు వేధిస్తుండగా మనస్థాపానికి గురి అయ్యి ఉరివేసుకొని మృతి చెందిందని ఇరుగుపొరుగువారు అనుకుంటున్నారు. సమాచారము తెలిసిన ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి

### పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి ..

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల




**నార్కెట్ పల్లి ప్రభాత వార్త జూన్ 29** మండల కేంద్రంలో జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో జిట్టా నాగేష్ అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ నార్కట్ పల్లి, చిట్యాల, కృట్టగూరు మండలాల సంయుక్త మండల కమిటీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా వ్యవస్థలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ లు, గురుకుల హాస్టల్స్ పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా 358 పాఠశాలలు,621 ప్రైమరీ స్కూల్ లు ఉన్నాయి కానీ ఇప్పటి వరకు స్కూల్స్ ప్రారంభమయి 15 రోజులు గడుస్తున్నా ఎక్కడ కూడా విద్యార్థులకి యూనిఫాం గానీ పాఠ్య పుస్తకాలు గానీ హాస్టల్స్ కి దుప్పట్లు గానీ ఇవ్వలేదు. ప్రజా ప్రతినిధుల అండతో పోస్టింగులు డిప్టేషన్ లతో టీచర్ ల కొరత ఉండి పోస్టింగ్స్ లేక 438 పాఠశాలలు మూత పడ్డాయని,అందుబాటులో స్కూల్స్ లేక ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల్ని చేర్చి తల్లిదండ్రులు వేల రూపాయల ఫీజులు కట్టలేక ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ల తల్లిదండ్రులు అప్పుల ఊబిలోకి వెళ్లి కుటుంబం భారంగా మారుతుందన్నారు.అర కొరగా ఉన్న ప్రభుత్వ పాఠ శాలల్లో సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 9రకాల కిట్స్ తో గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభ్నుత్వ విద్య వ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర ప్రైవేట్ అద్దె భవనాల్లో ప్రభుత్వ గురుకులాలు అద్దె కు నడుపుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు నోట్ బుక్కులు,పాఠ్య పుస్తకాలు సామగ్రి సమకూర్చాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా వ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో స్కూల్స్,సంక్షేమ హాస్టల్స్ని, క్షేత్ర స్థాయిలో మౌలిక వసతులు పర్యవేక్షించి ఆందోళనలు చేసి ప్రభుత్వం విద్యా వ్యవస్థ లను కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శిలు చింతపల్లి బయన్న, పెంజర్ల సైదులు, అల్లూరి శీను, చెరుకు పెద్దులు కుమ్మరి శంకర్ జాల యాదమ,కొప్పు శ్రావణ్,దండు రవి, కత్తుల లింగస్వామి,మురారి మోహన్ రామకృష్ణ,జలా ఆంజనేయులు, బొల్లెద్దు సైదులు, దండు నాగరాజు, శ్రీను, వెంకన్న, నన్నేసాబ్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# వెలిమినేడు పాలసంఘం డైరెక్టర్‌గా సూర్యప్రకాశ్ రెడ్డి ఎన్నిక

**చిట్యాల రూరల్, జూన్ 28, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల యూనియన్ (మదర్ డెయిరీ) పాలసంఘంలో ఖాళీగా ఉన్న డైరెక్టర్ స్థానానికి ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన గడ్డం సూర్యప్రకాశ్ రెడ్డి విజయం సాధించారు. నూతనంగా డైరెక్టర్‌గా ఎన్నికైన సూర్యప్రకాశ్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాడి రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, నాయకులు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, చిర్రబోయిన సురేష్, దేవిరెడ్డి సందీప్ రెడ్డి, బైకాని నరసింహ, దాసరి అయిలయ్య, వార్డు సభ్యులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, గోలి అంజయ్య, పంది మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ మృతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల

**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 29** శుభకార్యానికి ప్రయాణ మైన నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబా లలో ఆదివారం గుండ్రంపల్లి సమీపం లో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదంలో మృతి చెందిన అక్కెనపల్లి గ్రామానికి చెందిన దేప సరీత, కసిరెడ్డి దేవేందర్ రెడ్డి మృతదేహాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం, వారి అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బండ సాగర్ రెడ్డి, గాయం శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.



# డీసీఎం వ్యాన్ ఢీకొని డిగ్రీ విద్యార్థిని మృతి

**కట్టంగూరు, జూన్ 29, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల పరిధిలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఓ డీసీఎం వాహనం ఢీకొట్టడంతో డిగ్రీ చదువుతున్న ఓ యువతి దుర్మరణం పాలైంది. కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన నాగోజు నర్సింహాచారి కుమార్తె నాగోజు నందిని (19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆదివారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో ఆమె ముత్యాలమ్మగూడెం వద్ద రోడ్డు దాటుతోంది. ఆ సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకువచ్చిన ఓ డీసీఎం వాహనం నందినిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో తీవ్రమైన గాయాలు కావడం తో నందిని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈమేరకు సమాచారం అందుకున్న కట్టంగూర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని కట్టంగూర్ ఎస్సై రవీందర్ వివరించారు. కండ్లముందే యువతి ప్రాణాలు కోల్పోవడంతో ముత్యాలమ్మ గూడెం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే కేటాయించాలి

**చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపల్ పరిధిలో ఆరు సంవత్సరాల క్రితం నిర్మించిన 250 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి మాట్లాడుతూ, నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఇప్పటికీ పంపిణీ చేయకపోవడం వల్ల అవి శిథిలావస్థకు చేరి ప్రభుత్వ ధనం వృథా అవుతోందని విమర్శించారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం పోరాడిన పేదలకు న్యాయం జరగలేదని, ప్రభుత్వం వెంటనే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పీఆర్పీఎస్ నాయకులు నాగిళ్ల యాదయ్య, గాదే ఎల్లేష్, మారుగొని వెంకన్న గౌడ్, మారుగొని రాములు గౌడ్, దాసరి నరసింహ, అరూరు శ్రీనివాస్, మేకల రాములు, వల్లపు అశోక్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న మధు



**అనంతగిరి జూన్ 29 ప్రభాత వార్త:**
మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన కరిసే మధుకి జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని న్యూఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.ఈ వేడుకలను తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెనడా,శాంతి కృష్ణ సేవా సమితి నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున తెలంగాణ సాంస్కృతిక శాఖ దరువు ఎల్లన్న,దరువు అంజన్న, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు పద్మాచారి,సీనియర్ పోలీస్ అధికారి కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రముత సామాజిక సేవకుడు,ఉద్యోగ,వ్యాపారాల్లో నిలకడగా పయనిస్తూ ఎంతోమంది యువతీ యువకులకు వివిధ దేశాల్లో ఉద్యోగాలు కల్పించడంలో కీలకపాత్ర పోషించిన అనంతగిరి మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన కర్శే మధు జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తను చేసిన సేవలు గుర్తించి తెలంగాణ సంస్కృతి శాఖ జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు.తల్లిదండ్రుల కరిసె మోజేషు,సత్యావతుల స్ఫూర్తితో సామాజిక సేవతో పాటు కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవంలో అనేక పోరాటాలు చేశామని అన్నారు.మరోసారి కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడేందుకు తనవంతు కృషి చేస్తానని అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం తన వంతు తోడ్పాటు నందిస్తానని హామీ ఇచ్చారు.

## అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది



**మునగాల ,జూన్ 29, ప్రభాతవార్త :**
అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పదని నరసింహులగూడెం వార్డు సభ్యులు సోమపంగు రేణుక గణేష్ అన్నారు.నరసింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య మనుమడు సందీప్ జ్యోతిల కుమారుడు తనుష్ పుట్టినరోజు సందర్భంగా ఇందిర అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో అనాధ వృద్ధులకు తనుష్ పుట్టినరోజు సందర్భంగా అనాధ వృద్ధులకు ఒక్కరోజు ఆకలి తీర్చే విధంగా అన్నదానం చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ అనాధలను ఆదుకోవడంలో ముందుండాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ డివైఎఫ్ఐ నాయకులు సూర్యతేజ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

**దమ్మపేట రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ ప్రాంతంలోకి ప్రవేశించిన ఇసుక లారీని పట్టుకొని దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లిపల్లి గ్రామానికి చెందిన రాజేష్, తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం రంగరాయ కాలనీ చెందిన షేక్ నాగ, షేక్ ఇస్మాయిల్ ను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.




## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరివిరాల అవాస గ్రామం వెంకట్రాంపురం లో సోమవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలి కట్టి, తొలకరి దుక్కి దున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని గో పూజలు నిర్వహించారు. పలువురు రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ, వార్డు సభ్యురాలు కైగూరి శాంతమ్మ, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )రైతులు వెంకటాచారి, రాఘవయ్య, పసణాల నాగయ్య,చిత్తలూరి శ్రీనివాసరావు, ధనియాకుల కృష్ణ మూర్తి, కైగురి మల్లయ్య, లింగయ్య, లక్ష్మయ్య, భద్రయ్య, సైదయ్య, రాంబాబు, లింగయ్య, గురవయ్య పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రారంభం



**నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:**
మండల శాఖ టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ప్రారంభించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సంఘ బాధ్యులు సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు రామదాసు, ప్రధాన కార్యదర్శి గోపయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ తోడేటి బాబు, కోశాధికారి శ్రీధర్, యుటిఎఫ్ సీనియర్ సభ్యులు ఓంకార్, సుబ్బారావు, అక్షపతి, నరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జన్మదిన వేడుకలు



**మునగాల ,జూన్ 29, ప్రభాతవార్త :**
మునగాల మండల కేంద్రంలో పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఒకేరోజు జన్మదిన వేడుకలు ఉండటంతో రిటైర్డ్ ఉపాధ్యాయ భవనంలో ఉపాధ్యాయులకు సన్మానించారు. సన్మాన గ్రహీతలుగా లక్ష్మీ తులసమ్మ , గోపాల్ రావు, రాంరెడ్డి, ఖాజా మొయినుద్దీన్, సంజీవరావు, లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అప్పారావు ,కార్యదర్శి బుచ్చిరెడ్డి, కృష్ణయ్య శ్రీనివాసరావు , రవి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**దమ్మపేట రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**
మొద్దులగూడెం గ్రామానికి చెందిన కోటకేశ్వరరావు (50) పురుగులు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కేశవరావు గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతను గత రెండు సంవత్సరాల నుంచి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నాడని, కొన్ని రోజులు చికిత్స చేయించిన ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మనస్థాపం చెంది 28వ తేదీన పురుగుల మందు తాగగా సత్తుపల్లి హాస్పటల్లో జాయిన్ చేశారు. చికిత్స పొందుతూ వ్యక్తి మరణించాడని అతని కొడుకు కోట ము రళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:**
జిల్లాలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు జూనియర్ కళాశాలు, డిగ్రీ కళాశాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికిఅర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు.పాఠశాల, కళాశాలల్లో పనిచేసేందుకు మహిళా అభ్యర్థులు మాత్ర మే దరఖాస్తులు చేసుకోవాలని మొదటి ప్రాధాన్యత మహిళలకే ఉంటుంది అన్నారు. జిల్లాలో టీజీటీ తెలుగు1 , ఆర్ట్/క్రాఫ్ట్ 4, జేఎల్ మ్యాథ్స్ 2 , జె యల్ ఫిజిక్స్1, జేఎల్ బాటనీ1, జేఎల్ హిస్టరీ1. డిగ్రీ లెక్చరర్స్ స్టాటిస్టిక్స్1, పొలిటికల్ సైన్స్1 పోస్టులు ఖాళీగా ఉన్నందున దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు తగిన క్వాలిఫికేషన్ జిరాక్స్ కాపీలను జత చేసి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, ఇమాంపేటలో జులై 2వ తేదీలోపు ఇవ్వాలన్నారు. డెమో, ఇంటర్వ్యూ పద్ధతిలో కమిటీ ద్వారా అభ్యర్థులను సెలక్షన్ చేయనున్నట్లు తెలిపారు.

## తాగునీటి ప్రాధాన్యతపై అవగాహన



**నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:**
ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామంలో "హర్ ఘర్ జల్ – జల్ అర్పాన్ దివస్ (జల మహోత్సవం)" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ధరావత్ శ్రీను, బానోత్ బాలకృష్ణ తాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ బోర్‌వెల్ నీరు, ఆర్‌ఓ నీరు, మిషన్ భగీరథ తాగునీటి మధ్య ఉన్న తేడాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. శుద్ధమైన మిషన్ భగీరథ తాగునీటిని వినియోగించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, ప్రతి ఒక్కరూ సురక్షితమైన తాగునీటినే వినియోగించాలని, నీటిని పరిశుభ్రంగా, పొదుపుగా ఉపయోగించి భావితరాలకు కూడా నీటి వనరులను పరిరక్షించాలని సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి తాగునీటిని పొదుపుగా వినియోగించాలని, భవిష్యత్ తరాలకు కూడా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలను పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శోభన్ వర్మ, ఉపసర్పంచ్ బానోత్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, వార్డు సభ్యులు ధరావత్ అమ్రు, వాంకడోతు కౌశల్య, బానోత్ వెంకన్న, ధరావత్ తారాసింగ్ పాల్గొన్నారు.

## విబిజి రామ్ జీ బిల్లును రద్దు చేయాలి

**నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:**
గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించుకోవాలని వి బి జి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా కొత్త చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు. జూలై 1న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నందున విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పని దినాలను తగ్గించటం, నిధుల విడుదలలో జాప్యం చేయడం కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం తో గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా తొందరపాటు నిర్ణయాలు చేయడం సరైనది కాదన్నారు. జూలై 1న జరిగే దేశవ్యాప్త నిరసనలో గ్రామీణ కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బి వి జి రామ్ జి బిల్లు రద్దు చేసేంతవరకు ఉద్యమించాలన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

**ఎస్సై సాయి ప్రశాంత్**

**ప్రభాతవార్త హాలియా:**

హాలియా క్లబ్ మేడారం బ్యాచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. సోమవారం రక్తదాన శిబిరాన్ని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తం కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు ఈ రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. రక్తదానం మహాదానం"అని పేర్కొంటూ, ప్రతి ఆరోగ్యవంతుడు తరచూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది రక్తదానం చేశారు. అనంతరం ప్రభుత్వ సభ్యులు రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా అమీర్ అలీ ఫౌండేషన్ సభ్యులు క్లబ్ అధ్యక్షులు పొట్టు ముత్తు వెంకటేశ్వర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ ల్లింగయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసు ఐదో వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, ఏడో వార్డు ఇన్చార్జి చిట్టిపోలు శ్రీనివాసులు, అనుముల మండల గౌరవ అధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్య, అనుముల మండల ఆర్య సంఘం అధ్యక్షులు పోలా సైదులు, క్లబ్ సభ్యులు పొట్టుముత్తు వెంకటేశ్వర్లు, బచ్చు వెంకన్న, ఉదయ్, కుకడపు సంతోషం, నాగరాజు, మహేష్, అమిర్ అలీ ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్, గౌస్, బాబా, ఖాజా మైనుద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీసులు

**సూర్యాపేట, జూన్ 29, ప్రభాతవార్త:**

ప్రజల రక్షణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సెలవు దినాల్లోనూ రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటూ పోలీసు సేవలను అందిస్తోంది. జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహిస్తున్నారు. గడిచిన ఆదివారం (జూన్ 28) జిల్లా వ్యాప్తంగా డయల్ 100కు మొత్తం 90 ఫిర్యాదులు అందగా, వాటిపై పోలీసులు అత్యంత వేగంగా స్పందించారు. ఫిర్యాదు అందిన వెంటనే సగటున 5.12 నిమిషాల్లోనే రెస్పాన్స్ టీమ్‌లు బాధితుల వద్దకు చేరుకుని అవసరమైన సహాయాన్ని అందించాయి. జిల్లాలో బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది డయల్100 ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఘటనాస్థలానికి చేరుకునేలా సేవలు



అందిస్తున్నారు. పోలీసు సిబ్బంది పనితీరును, జిల్లా భద్రతా పరిస్థితులను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే డయల్100కు సమాచారం అందించి పోలీసు సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎనిమిది మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**.ప్రమోషన్‌తో పాటు బాధ్యతలు పెరుగుతాయి**

**ఎస్పీ నరసింహ.సూర్యాపేట, జూన్ 29:**

సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పదోన్నతి ఉత్తర్వులను అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.పదోన్నతి పొందిన వారిలో నంద కిషోర్, నాగరాజు, షేక్ రఫీ, రమేష్, కె. సతీష్, ఎం. సతీశ్, క్రాంతి, రవి నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఉద్యోగోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, వాటికి అనుగుణంగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ వారి మన్ననలు



పొందడంతో పాటు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రమశిక్షణతో వ్యవహరించాలని, తోటి సిబ్బందిని గౌరవిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధులతో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమంపై కూడా శ్రద్ధ వహించాలని ఎస్పీ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జానయ్యతో పాటు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**

**సూర్యాపేట, జూన్ 29:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్యాపేట జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని వివరించారు.జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం గృహ గణన దరఖాస్తుల పంపిణీ పూర్తయిందని, ఫోటో గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు అందజేస్తున్నారని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని చెప్పారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రక్రియను సమీక్షిస్తున్నామని, నిర్ణీత గడువులోగా మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తుల పంపిణీ, స్వీకరణను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు అందజేసి తిరిగి స్వీకరించాలని సూచించారు. విధుల నిర్వహణ సమయంలో గుర్తింపు కార్డు, ప్రత్యేక దుస్తులు, టోపీ ధరించాలని తెలిపారు. అలాగే రిటర్నింగ్ అధికారులు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి దరఖాస్తులో ఓటరు ఫోటో, సంతకం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, నిర్ణీత గడువులోగా దరఖాస్తుల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు వేణు మాధవరావు, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సూర్యాపేట తహసీల్దార్ కృష్ణయ్య, సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, శిక్షణలో ఉన్న ఉప కలెక్టర్లు రవితేజ, అనూషతో పాటు ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:**

అనుముల మండలం చల్మారెడ్డి గూడెం, పుల్లారెడ్డి గూడెం గ్రామాలలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చేగొండి కృష్ణ యాదవ్, కూరాకుల రవి యాదవ్, సురభి రాంబాబు, రేఖా శ్రీనివాస్, కాట్నం వెంకన్న, నాగరాజు, బొమ్ము బిక్షం, రేఖా సాగర్, బొమ్ము శ్రీను, జానపాటి భాస్కర్, రావుల అబిలాష్, మనాది శేఖర్, మనాది పురుషోత్తం, కట్టెబోయినా రమేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**త్రిపురారం, జూన్ 29. ప్రభాతవార్త:.**

మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పగిడిపల్లి కళ్యాణ్ ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి పా క్స్ మాజీ చైర్మన్ అనుముల నర్సిరెడ్డి తో కలిసి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బాధ్యత కుటుంబ సభ్యుల్ని ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పా క్స్ మాజీ చైర్మన్ అనుముల అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ ఇండ్ల జానకిరాములు, ఉప సర్పంచ్ బాల్తి రామకృష్ణ, ఇండ్ల వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, రవి, నాగరాజు రామయ్య తదితరులున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, జూన్ 29, ప్రభాతవార్త:**

హైదరాబాదులోని ఉప్పల్ ఏరియాలో తులసి గ్రాండ్ హోటల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మనుమడు పాశం వేదశ్రీత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాశం అలివేలమ్మ,రవీందర్ రెడ్డి, రమ,చందనా మయూరి, మంద పుష్పలత,ప్రభాకర్ రెడ్డి, పాశం పద్మలత, దుబ్బ శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.

# ఏఐటియుసి మండల 11వ మహాసభ ను జయప్రదం చేయండి....



**చండూరు, జూన్ 29, ప్రభాతవార్త:**
జులై 1న చండూరులో జరిగే ఏఐటియుసి చండూరు మండల 11వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి మాజీ జిల్లా అధ్యక్షుడు నలపరాజు సతీష్ కుమార్ అన్నారు సోమవారం మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తూ దేశంలో ఏర్పడ్డ మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ. కార్మికులను ఐక్య పరిచి 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నడుపుతుందన్నారు. కనీస వేతనాల చట్టం, సంఘం పెట్టుకునే హక్కు సమ్మెచేసే హక్కు ఏఐటీయూసీ పోరాటాల వల్లనే వచ్చాయని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పెట్టుబడి దారులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్పులు చేస్తూ 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.. కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పేరుతో కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని, కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలుకు నోచుకోలేదని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టాలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. వివిధ రంగాలల్లో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెరగక ఉపాధి దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేష్, ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, కార్యదర్శి జెల్ల శ్రీనివాసులు, అలేటి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి



**తుర్కపల్లి ,జూన్ 29 ప్రభాతవార్త**
ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓటర్ జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలని బిఎల్ఓ ల సూపర్వైజర్ దేవరుప్పల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండలం కోనాపురం, ఇబ్రహీంపురం గ్రామాల్లో ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బూత్ నెంబర్ 61,62,63 లలో ఓటర్ సవరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి,, ఇబ్రహీంపూర్ సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతిరెడ్డి,, ఉప సర్పంచ్ నాగాయపల్లి శివ రాములు, బి ఎల్ ఏ లు పసుల జహంగీర్, కరుణాకర్ ,బిఎల్ఓ లు రమాదేవి, మంజుల, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరింది



**తుర్కపల్లి, జూన్ 29 ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని సర్పంచ్ బొత్త రాములు అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో దేశబోయిన కవితా నాగేష్ ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఇండ్లను మంజూరి చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్ , సాప కిష్టయ్య ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలే టి శ్రీశైలం, జూపల్లి తిరుపతి ,వార్డు సభ్యులు కలకుంట్ల సత్యనారాయణ, కలకుంట్ల బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు,, పాల్గొన్నారు

## 1న ధర్నాను విజయవంతం చేయాలి



**కొండమల్లెపల్లి, జూన్29, ప్రభాతవార్త:**
వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త పిలుపు మేరకు కొండమల్లెపల్లి మండల బాపూజీ నగర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తంబాలపల్లి ఆనంద్ పరశురాములు పాల్గొని కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే, కూలీల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త నిబంధనలవల్ల ఉపాధి కూలీల హక్కులు దెబ్బతింటాయని, ప్రస్తుతం అమలులో ఉన్న పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. జూలై 1న మండల కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మరుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**కొండమల్లెపల్లి, జూన్29, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టణంలో మంగళవారం నిర్వహించే దేవరకొండ నియోజకవర్గం కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి కృప ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, డిండి, కొండమల్లేపల్లి, చింతపల్లి, పెద్ద అడిసర్లపల్లి, గుడిపల్లి మండలాల పరిధిలో ఉన్న కుమ్మర సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమానంతరం బోజన కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన అన్నారు. కుమ్మరుల ఐక్యత కోసం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ఎదిగేందుకు ఇలాంటి సమైక్య సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.

# మునుగోడు వార్త

## ఘనంగా వన మహోత్సవం..



**చింతపల్లి, జూన్29, ప్రభాతవార్త:**
చింతపల్లి మండలంలోని హోమంతాలపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, గ్రామ ప్రజలకు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం నూతన భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి కుటుంబం నాటిన మొక్కలను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదిగొండ మంజుల అలువాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు సభ్యులు గోవర్ధనాచారి, బత్తిని మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ముదిగొండ మహేందర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ భద్రతను పునరుద్ధరించాలి

**చింతపల్లి, జూన్29, ప్రభాతవార్త:**



మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం ఆందోళన కలిగించే విషయమని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య అన్నారు. 26 సంవత్సరాలపాటు ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవలందించడంతో పాటు, గురుకుల విద్యాసంస్థల ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తికి భద్రతను తగ్గించడం సముచితం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, ఆయన భద్రత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గతంలో తనకు ప్రాణహాని ఉందని ఆయన వెల్లడించిన అంశాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతిపక్ష నాయకుల భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష్యం ప్రదర్శించరాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు తగిన భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**మర్రిగూడ, జూన్29, ప్రభాతవార్త:**
రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల బ్యాగుల పంపిణీ సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దాత రామాంజనేయ గౌడ్ విద్యార్థులకు నాణ్యమైన పాఠశాల బ్యాగులను అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. సర్పంచ్ నర్సింహా దాత రామాంజనేయగౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటయ్య,( కారింగు నర్సింహా, సిరిపంగి శ్రీను, పగిల్లా సోమయ్య, లపంగి మహేందర్

# గుండ్రాంపల్లి ఉన్ని (వూల్) సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ఉన్ని (వూల్) పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నెం. 21216) నూతన పాలకవర్గ కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ సోమవారం విడుదల చేసినట్లు ఎన్నికల అధికారిణి పి. అండాలు తెలిపారు. సంఘ పాలకవర్గంలోని మొత్తం 9 కార్యవర్గ సభ్యుల స్థానాలు ఉండగా వీటిలో 7 ఓపెన్ కేటగిరీ స్థానాలు కాగా, 2 మహిళా రిజర్వు స్థానాలు ఉన్నాయని తెలిపారు. జూలై 2 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, జూలై 5న దాఖలైన నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హుల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. జూలై 6న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించి, అనంతరం తుది అభ్యర్థుల జాబితాతో పాటు ఎన్నికల గుర్తులను కేటాయిస్తామని




పేర్కొన్నారు. ఒక్కో స్థానానికి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైతే సంబంధిత అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తామని, ఒక స్థానానికి ఒకరికి మించి అభ్యర్థులు పోటీలో ఉంటే జూలై 10న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం సంఘ కార్యాలయం లోనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలని పేర్కొన్నారు. కురుమ, యాదవ కుల అభ్యర్థులు రూ. 500 నామినేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. రిజర్వేషన్ కేటగిరీలో పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత కుల ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలని పేర్కొన్నారు. సంఘ సభ్యులందరూ ఎన్నికల షెడ్యూల్‌ను గమనించి నిర్ణీత తేదీల్లో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలని సోమవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# ఎస్ఎస్‌సీ టాపర్లకు లయన్స్ క్లబ్ సన్మానం

చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త




లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ-2026లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం ఘనంగా సన్మానించి నగదు పురస్కారాలు అందజేశారు. మండల ప్రథమ స్థానం సాధించిన బాలగోని అక్షర్, ద్వితీయ స్థానం సాధించిన పందిరి సహస్రతో పాటు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా ద్వితీయ ర్యాంకు సాధించిన హెచ్చు శ్రీవిద్యను శాలువాలు, జ్ఞాపికలు, నగదు పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం తమ క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగుల గడ్డ నరసింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తెరటుపల్లి హనుమంతు, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పాటి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

**తెలంగాణ డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి**

**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** కంటి చూపు మనిషికి అత్యంత విలువైన వరమని, పేదల కళ్లల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతోనే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో శంకర్ నేత్రాలయ, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20నుండి నిర్వహించిన కంటిపొర ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేసి మాట్లాడారు. కంటి సంబంధిత వైద్య సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉరుమడ్ల గ్రామ ప్రజలతో పాటు మండలంలోని పలు గ్రామాలు, సుదూర ప్రాంతాల ప్రజలు కూడా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. శిబిరం ద్వారా సుమారు 2,500 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 150 మందికి కంటి ఆపరేషన్లు, 1,350 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశామని తెలిపారు. మరో 118 మందికి ప్రత్యేక చికిత్స అవసరం కావడంతో చెన్నైలో ఆపరేషన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు



వెల్లడించారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రజలకు అవసరమైన ఆరోగ్య, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన శంకర్ నేత్రాలయ వైద్య బృందం, వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం వైద్య బృందం సభ్యులు, వాలంటీర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి సాగర్ల భానుశ్రీ భిక్షం, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, టీయూవీ జిల్లా అధ్యక్షుడు పల్లపు బుద్ధుడు, గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ శంకర్, ఎలిమినేటి హరి ప్రసాద్ రెడ్డి, పాకాల దినేష్, కంచర్ల జెన్నారెడ్డి, కురుపాటి లింగయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, మర్రి రమేష్, బొంగు శంకర్, అనంతుల శంకర్, రూపని యాదయ్య, కొండ మహేష్ పాల్గొన్నారు.

# చైనా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ప్రవళికకు కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

డిండి, జూన్ 29,ప్రభాతవార్త,



డిండి మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాకారిణి ప్రవళికకు డిండి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. చైనాలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న ఆసియా అండర్23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ప్రవళిక ఎంపికైంది. ఈ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమెను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ నాయకులు ముందడుగు వేశారు. సోమవారం డిండి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవళికను ఘనంగా సన్మానించి, ఆమెకు రూ. 17వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి, దేశానికి, డిండి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ళ సలయ్య, బాదమోని శ్రీనివాస్ గౌడ్, నూకం చంద్రయ్య, బుషిపాక బాలయ్య, మాకం సైదులు, వంగాల ప్రవీణ్ రెడ్డి, మూడవత్ కృష్ణ, కర్నాటి అజయ్ కుమార్, బలుమూరి సాయిబాబతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 29**

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య రోజుల్లో నిర్వహించే ఈ సేవా కార్యక్రమాన్ని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి అన్నప్రసాద కార్యాలయం సేవా ట్రస్ట్ ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, గోత్రనామ అర్చనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మహానైవేద్యం సమర్పించి, మంగళహారతి నిర్వహించారు. తదుపరి భక్తులకు మహానైవేద్యాన్ని అన్నప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని అన్నప్రసాద కార్యాలయం నిర్మాణ దాతలు, ప్రారంభకులు గడగోజు యాదమ్మ - శంకరయ్య దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు ట్రస్ట్ ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి తెలిపారు.



# రోడ్డు ప్రమాద మృతులకు నివాళులు..

## పరామర్శించిన చిరుమర్తి లింగయ్య, నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 29** నార్కట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి దేవేందర్ రెడ్డి, దేప సరిత రెడ్డి గుండ్రాంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి పార్థివ దేహాలను నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి లింగయ్య, వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదే విధంగా నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్న నాయకులు, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్తులు పాల్గొని మృతులకు కన్నీటి వీడ్కోలు పలికారు.



# డైట్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలి

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 29:** వరంగల్ 2 డిపో ఆధ్వర్యంలో తేదీ :30062026 మంగళవారం రోజున ఉదయం 10:00 నుండి 11:00 గంటల వరకు డైల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ లీ.రవి చందర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు కావున ములుగు జిల్లా మండలాలు అయిన, ములుగు, వెంకటపూర్, గోవింద రావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదులు కొరకు ఫోన్ నెంబర్ 7382425150 సంప్రదించగలరని తెలిపారు.

# సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్ జూన్ 29, ప్రభాత వార్త:** నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహా బహిరంగ సభను అపూర్వ విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ ప్రజలు చూపిన అపూర్వ ఆదరణ తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తాము ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు అధికంగా ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చి, సభను చారిత్రాత్మక విజయంగా నిలిపారని పేర్కొన్నారు. ఈ విజయానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషే కారణమని మంత్రి కొనియాడారు. గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని సభ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించారని, వారి అంకితభావం వల్లే ఈ సభ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిందన్నారు. సభ విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, సభకు తరలివచ్చిన ప్రజలందరికీ, ముఖ్యంగా మహిళలకు, మహిళా సంఘాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. "నల్లగొండ నియోజకవర్గ ప్రజల ప్రేమ, ఆదరణకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఒక ప్రజాప్రతినిధిగా మాత్రమే కాదు, కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తాను. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం. మీ అందరి సహకారం, ఆశీస్సులతో నల్లగొండను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని, నల్లగొండ అభివృద్ధి కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రజల దీవెనతో సభ విజయవంతం

## నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్లగొండ, జూన్ 29, ప్రభాతవార్త :** నిన్న నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతం అయ్యిందని దీనిని విజయవంతం చేసినా నల్గొండ జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ఆదరణ కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రుజువు అయింది.దీనితో ప్రతిపక్షాలు దిక్కుతోచక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఈ సభకు భారీగా హాజరైన నల్గొండ మహిళ సోదరీమణులకు ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్ రెడ్డి గారు వారి పక్షపాతిగా నిలబడ్డారు.దేశంలోనే ఆదర్శ పాలన అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మరోసారి తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాను . పది సంవత్సరాలుగా కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లాకు చేకూరిన ప్రయోజనం శూన్యమని నేటి రెండున్నర సంవత్సరాలుగా పాలనలో వేల కోట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రిది అన్నారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్, నెల్లికల్, కిష్ట రాంపల్లి రిజర్వాయర్, బ్రాహ్మణ వెల్లంల,చర్లగూడెం రిజర్వాయర్, లను పూర్తి చేయకుండా నల్గొండ రైతులను వంచించిన బిఆర్ఎస్ నేడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులను రాజు చేస్తామని సీఎం హామీ ఇవ్వడం సీఎం కు ధన్య వాదాలు. తెలంగాణలో బిఆర్ఎస్ బిజెపి లకు ప్రజలు ఓటు ఎందుకు వేయాలో చెప్పలేక పోతున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్,ఎండి ముంతాజ్ అలీ, మేకల రాజేందర్ రెడ్డి,దామనూరి అశోక్, చర్లపల్లి గౌతం, పగిళ్ల రాజు, వేముల గోపీనాథ్, వెంకటరత్నం, గుర్రం కోటేష్, ఎండి అజీస్, సయ్యద్ నాగుల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారమవుతోంది

## రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని తెలంగాణ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు శంకర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల దంపతులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించి, గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సాగర్ల భానుశ్రీ భిక్షం, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, సీనియర్ నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్, జనపాల రాము, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రోత్సహించడం లయన్స్ క్లబ్ లక్ష్యం

**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రతినిధులు తెలిపారు. ఎస్ఎస్‌సీ-2026 పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హెచ్చు శ్రీవిద్యను సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికతో పాటు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో అత్యున్నత విజయాలు సాధించవచ్చని శ్రీవిద్య నిరూపించిందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ విద్యార్థుల ఉన్నత విద్యకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా గౌడ్, ఉపాధ్యక్షుడు పాటి మాధవరెడ్డి, పంతంగి కరుణాకర్ గౌడ్, బెలిజ సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటండి

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం

## సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్ సీఈఓ ప్రభాకర్



**పెద్ద అడిశర్లపల్లి,29 జూన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు పీఏ పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పౌరుడు తనవంతు బాధ్యతగా మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ చర్యలను కూడా తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో ప్రభాకర్. డైరెక్టర్ సిరసువాడ శీను, వార్డ్ మెంబర్ గున్నె బోయిన శీలత నాగేష్, సిబ్బంది మహేష్. వంకేష్, కొండల్ ఉదయ్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు,

# చిన్నకాపర్తి పాలకేంద్రం చైర్మన్‌గా దాసరి సైదులు ఎన్నిక



**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం (పాలకేంద్రం)లో ఖాళీగా ఉన్న రెండు డైరెక్టర్ స్థానాలకు సోమవారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. డైరెక్టర్ స్థానాలకు మెట్టు పద్మ, సంద్రాల శేఖర్ రెడ్డి మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వారిద్దరినీ ఆయా స్థానాలలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సమావేశంలో సంఘం చైర్మన్‌గా దాసరి సైదులను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకేంద్రం అభివృద్ధికి కృషి చేసి, పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్న డైరెక్టర్లు, సభ్యులకు, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన చైర్మన్‌ను గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్‌తో పాటు పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో వలిగొండ సత్యనారాయణ, ఆవుల గోపాల్, ఆవుల పెద్దులు, దాసరి గణేష్, మిద్దె రమేష్, రైతులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడిచిన మారని దళితుల బతుకులు

**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త:**
స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన దళితుల బతుకులు మారడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ్మా అన్నారు. మండలంలోని మగ్దుంపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితవాడలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నుకోని బతకడానికి సెంటు భూమిలేని దళితులు నేటికీ వందలాది మంది ఉన్నారని, ఉండడానికి ఇంటి స్థలం లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, జస్టిస్ పున్నయ్య సిఫారసులో ఉన్న గ్రామంలో వీధికి వివక్షత కొనసాగడం చాలా దారుణమని అన్నారు. గ్రామంలో ఇంకా వివక్షత కొనసాగుతున్నదని ఎంతకాలం ఈ వివక్షత కొనసాగుతుందని, అధికారులు ప్రశ్నించారు. గ్రామంలోని సర్వే నంబర్ 273 276 లోని 10 ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని, ఎస్సీ కాలనీ ఉన్న సర్వే నంబర్ 9 లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని, మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని, మంచినీళ్ల మినీ ట్యాంకును ఏర్పాటు చేయాలని, రేషన్ షాపును ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేయాలని, అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని



డిమాండ్ చేశారు. రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత వాడలను సర్వే చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండారి శ్రీరాములు గ్రామ ప్రజలు పెరమండ్ల బాలరాజు, స్వామి, కిషన్, దానయ్య, బాలకిషన్, అబ్దుల్లాపురం తరుణ్, డప్పు భరత్, శంకర్, పెరమండ్ల పోచమ్మ, సుజాత, చిన్న పోచమ్మ, బండారి జ్యోతి, పద్మ, డప్పు సక్కుబాయి, అబ్దుల్లాపురం కలమ్మ, రావుల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్

**యాదాద్రిలో 41 చేనేత, మరమగ్గ సహకార సంఘాలకు ఎన్నికలుజూలై 10న పోలింగ్.. అదే రోజు ఫలితాలు**

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లాలోని చేనేత, మరమగ్గ సహకార సంఘాల్లో ఎన్నికల సందడి నెలకొంది. మొత్తం 41 సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ వెల్లడించింది. జిల్లాలో 37 చేనేత,సిల్క్ సహకార సంఘాలు, 4 మరమగ్గ సహకార సంఘాలు కలిపి మొత్తం 41 సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం యాదాద్రి భువనగిరి, మేడ్చల్‌మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల సహకార శాఖల్లో పనిచేస్తున్న వివిధ హోదాల అధికారులను ఎన్నికల అధికారులుగా రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ నియమించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సోమవారం సంబంధిత సంఘాల్లో ఎన్నికల నోటిఫికేషన్‌ను ప్రదర్శించారు. జూలై 2 నుంచి 4 వరకు నామినేషన్ల స్వీకరణ, జూలై 5న పరిశీలన, జూలై 6న నామినేషన్ల ఉపసంహరణ చేపడతారు. జూలై 10న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. అనంతరం ఎన్నికైన సభ్యులతో సంబంధిత చేనేత, మరమగ్గ సహకార సంఘాల పాలకవర్గాలను ఏర్పాటు చేస్తారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను సంబంధిత సహకార సంఘాల నోటీసు బోర్డులతో పాటు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారులు చేనేత, మరమగ్గ సహకార సంఘాల పాలకవర్గాలు, సభ్యులు ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సజావుగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో చేనేత రంగానికి సహకార సంఘాలు కీలక ఆధారంగా ఉన్న నేపథ్యంలో ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొత్త పాలకవర్గాల ఎన్నికతో సంఘాల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంలో మరింత చురుకుదనం వస్తుందనే ఆశాభావాన్ని చేనేత వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రజావాణికి 69 అర్జీలు

**. పెండింగ్‌కు తావివ్వొద్దుప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వర పరిష్కారం చూపాలిఅధికారులకు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
:ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి అర్జీ వెనుక ఒక కుటుంబం సమస్య, జీవనోపాధి లేదా హక్కుకు సంబంధించిన అంశం ఉంటుందని, అందువల్ల వాటిని సాధారణ ఫిర్యాదులుగా కాకుండా బాధ్యతాయుతంగా పరిగణించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి మొత్తం 69 అర్జీలను స్వీకరించారు. ఒక్కో వినతిని సంబంధిత అధికారులకు అప్పగిస్తూ, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈసారి ప్రజావాణిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు 31 దరఖాస్తులు అందాయి. భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, మ్యూటేషన్లు, సర్వేలకు సంబంధించిన అంశాలే ఎక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 7, సర్వే అండ్ ల్యాండ్ శాఖకు 6, మున్సిపల్ శాఖకు 6, వ్యవసాయ శాఖకు 4, సంక్షేమ శాఖకు 3, ఆర్టీసీకి 2, జిల్లా పరిషత్‌కు 2 అర్జీలు వచ్చాయి. అలాగే చేనేత, సహకార, సమాచార, విద్య, బీసీ సంక్షేమ, హౌసింగ్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున అందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపట్టి, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించిన ఆయన, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డీఆర్ఓ జయమ్మ, పీడీ హౌసింగ్ అలివేలు, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## గ్రామంలో మౌలిక వసతుల కల్పననే లక్ష్యం



**బీబీనగర్, జూన్ 29ప్రభాతవార్త:**
గూడూరు గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 10 లక్షల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వస్తువులు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ పంచాయతీరాజ్ ఏఈ రాకేష్ కుమార్ పాలకవర్గ సభ్యులు తొరుపునూరి అశ్విని బాలరాజు గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, బింగి లావణ్య రమేష్, బింగి సంజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎండి నజీర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల చదువుల పట్ల వివక్షత చూపుతున్న ప్రభుత్వం



**బీబీనగర్, జూన్ 29ప్రభాతవార్త:**
ప్రభుత్వ విద్యార్థుల చదువుల పట్ల వివక్షత చూపుతున్నదని సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రాఘవాపురం వెంకిర్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు సరిపడు ఉపాధ్యాయులను ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు విరివిగా అనుమతులు ఇస్తూ ప్రైవేటు బడులను ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ బడులను కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మేకల బాబు, బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ,ధ్వజస్తంభం ప్రతిష్ట వేడుకలు

**భువనగిరి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**
భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సోమవారం శివాలయం పునర్నిర్మాణం సందర్భంగా శివలింగం,ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిత్యం వర్ధిల్లాలని ఆ శివయ్యను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలను రవికళ కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ సురుపంగ చందు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య, కనకుంట్ల బాబురావు, జిలుగు సతీష్ పవన్, పక్కిరు కొండల్ రెడ్డి, చుక్క స్వామి, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణ**

**మిర్యాలగూడ, జూన్ 29. ప్రభాతవార్త:.**

రైతుల భాగస్వామ్యంతో వారికి మెరుగైన సేవలందించే సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఆలగడప పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా ఖిఖిసహకార్ సే సమృద్ధి ఖిఖి( సహకారం ద్వారా శ్రేయస్సు) అనే దాశనికతను బలపరచు సహకార సంఘం సాధించిన విజయాలను ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలతో 5 ఏళ్ల ఉత్సవ వారోత్సవాలు నిర్వహించే సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘాల పటిష్టతకు దోహదపడాలన్నారు. అనంతరం సంఘం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంఘం ఇన్చార్జి సెక్రెటరీ నాగయ్య, డైరెక్టర్లు, సైదులు, ప్రవీణ్, వెంకట్ రాములు, సురేందర్, సుధాకర్,వెంకన్న,కాశయ్య తదితరులున్నారు.



## ప్రజావాణిలో 19 దరఖాస్తులు

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**

మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి 19 దరఖాస్తులు అందాయి. మిర్యాలగూడ ఆర్డీవో రమణా రెడ్డి స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయ పరిదికి సంబందించి 10, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయ పరిది 6, మాడ్గులపల్లి తహసీల్దార్ కార్యాలయం 1, మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయానికి సంబందించి 2 చొప్పున మొత్తం 19 అర్జీలు అందగా పరిశీలించిన ఆర్డీవో సంబందిత విభాగాలకు వాటిని బదిలీ చేశారు. ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో ఉండాలి

**మిర్యాలగూడ, జూన్ 29. ప్రభాతవార్త:.**

ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో ఉండేందుకు ఆధ్యాత్మిక భావనతో మెలగాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు పట్టణంలోని హౌసింగ్ బోర్డులో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో సోమవారం సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా నిర్వహించిన వేదోక్త పూజా కార్యక్రమాల్లో పాల్గొని ధ్వజ స్తంభాన్ని దర్శించుకుని నవధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతించి వే ద పండితులు వేద మంత్రోచ్ఛరణలను అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,నాగార్జున చారి, రాష్ట్ర నాయకులు గంట శ్రవణ్ రెడ్డి, వల్ల పట్ల వినోద్ కుమార్, అంజి యాదవ్, శ్రీనివాస రెడ్డి, వాసు, డివిపి సుబ్బారావు, సక్రాం నాయక్, కోడి వెంకటయ్య యాదవ్, సంతోష్ కుమార్ రెడ్డి, భూక్య రాంబాబు ఎండి షోయబ్ ఖాన్ , బాలాజీ నాయక్, వాసు చౌదరి తదితరులున్నారు.



## దాతల సహకారం అభినందనీయం

**నూతనకల్..జూన్ 29 ప్రభాతవార్త..**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షలు వెచ్చించి పాఠశాలకు అందించిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు దేహ దారుడ్యానికి ఓపెన్ జిమ్ ఉపయోగపడుతుందని విద్యార్థులు ఇట్టి జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు చురుకంటి శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన పాఠశాల గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎస్సై నాగరాజు కోరగా వెంటనే స్పందించి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు . ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత బిజిఆర్ విపి విసిరెడ్డి బాలకోటిరెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు పంగులూరి కళ్యాణ్ లక్ష్మి చురుకంటి సుమతి చక్రవర్తి రెడ్డి ఎస్సై ఆర్ నాగరాజు ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి యాస ముత్తారెడ్డి కాప రవి బూరెడ్డి సంజీవరెడ్డి కొమిరెల్లి విటల్ రెడ్డి చురుకంటి చంద్రారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ నిధులపై విచారణ చేయాలి

**మిర్యాలగూడ, జూన్ 29 ప్రభాతవార్త**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్. శారదపై వచ్చిన అవినీతి ఆరోపణలపై మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు సోమవారం విచారణ చేపట్టారు. లక్షల రూపాయలు 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు సుమారు 19 లక్షల రూపాయలు సైబర్ విధానంలో దుర్వినియోగం చేసిందని ప్రస్తుత గ్రామపంచాయతీ సర్పంచ్ పగిడి రాధ రాంలింగయ్య జిల్లా కలెక్టర్ కు ఈ నెల 19న ఫిర్యాదు చేయడంతో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ విచారణ అధికారిగా మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ రాఘవరావును నియమించి ఆదేశించడంతో సోమవారం విచారణ నిర్వహించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు చెరువుల పూడిక తీసేందుకు అవకాశం లేకున్న ఆమె పూడిక తీయకుండా 15వ ఫైనాన్స్ నిధులు 24 లక్షల రూపాయలలో 3 లక్షలు సిబ్బందికి వేతనాలిచ్చి 19 లక్షల రూపాయలు కొండ్రపోల్ ఊర చెర్వు పూడిక తీయకుండా 19లక్షల రూపాయలు మూడు పర్యాయాలు సర్పంచ్ కు విషయం చెప్పకుండా ఓటీపి తీసుకుని గుటకాయ స్వాహా చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. నూతనంగా సర్పంచ్ గా రాధరాంలింగయ్య రాక ముందు స్పెషల్ ఆఫీసర్ హయాంలో కూడ లక్షల రూపాయలు కార్యదర్శి స్వాహా చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన అంశాలపై విచారణ చేసినట్టు డిఎల్పిఓ రాఘవరావు తెలిపారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని ఆయన తెలిపారు.




## ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించిన ఎంఈఓ సీ ఎచ్. వెంకటమ్మ



**మాడుగులపల్లి, జూన్ 29 ప్రభాతవార్త**

మండలంలోని,తోపుచర్ల ప్రాథమిక పాఠశాలలో 2026,27 విద్యా సంవత్సరానికి గాను, నూతనంగా మంజురైనా ప్రీ ప్రైమరీ తరగతులను, సోమవారం మండల విద్యాధికారి ముఖ్య అతిధిగా హాజరై, ప్రీ ప్రైమరీ తరగతు లను ప్రారంభించారు. కార్యక్రమంలో,తోపుచర్ల సర్పంచ్ నన్నెబోయిన పార్వతమ్మ, హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు రాలు అరుణ.పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## జాతీయ స్థాయి బాడ్మింటన్ పోటీలకు శషాంక్




**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**

జాతీయ స్థాయి బాడ్మింటన్ పోటీలకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన వనమాల శశాంక్ ఎంపికయ్యాడు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో జరిగిన 12వ యూనిక్స్ సన్ రైస్ అండర్ 19 స్టేట్ చాంపియన్షిప్ లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన శశాంక్ వెండి పతకం సాధించాడు. గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మిర్యాలగూడ క్రీడా కారుడు నేషనల్స్ ఎంపికవడం పట్ల నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ అంజయ్య, అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రశాంత్, పి నవీన్ కుమార్ జిల్లా కోచ్ రామకృష్ణ లు అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం. సీసీ బ్యాంకు మేనేజర్ అలివేలు.

**మిర్యాలగూడ, జూన్ 29. ప్రభాతవార్త:.**

కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుందామని మిర్యాలగూడ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కందుకూరి అలివేలు అన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాలు సందర్భంగా సోమవారం బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం అభివృద్ధి కొరకు రైతుల భాగస్వామ్యంతో కృషి చేస్తున్న సహకార రంగ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. సహకార రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను రైతులు అందుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 63 కోట్లతో జాన్ పహాడ్ మేజర్ మైనర్ కాలువల ఆధునికీకరణ

### ఆర్ 3 కాల్వకు నేరేడుచర్ల పట్టణంలో పనులు చేపట్టాలని రైతుల డిమాండ్





**నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పాడ్ మేజర్, మైనర్ కాలువల ఆధునీకీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో సుమారు 25 కిలోమీటర్ల వరకు ప్రవహిస్తూ సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే జాన్ పహాడ్ మేజర్, మైనర్ కాల్వ కట్టలు దెబ్బ తినడంతో తరచూ గండ్లు పడడం కాలువల పైనుండి పొంగిపొర్లుతుండడం తో సక్రమంగా సాగునీరుందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు దీంతో మేజర్ మైనర్ కాలువల ఆధునికీకరణకు 63 కోట్ల రూపాయలు మంజూరు కాగా కాల్వ కట్టలు పటిష్టం కాలువ లైనింగ్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి,

**ఆర్ 3 కాల్వకు పట్టణంలో మరమ్మతు పనులు చేపట్టాలి.**

జాన్ పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్ 3కాల్వకు నేరేడుచర్ల పట్టణ పరిధిని వదిలేసి మరమత్తు పనులను చేపడుతున్నారు, ఈ కాల్వ ద్వారా రామగిరి చిల్లపల్లి దర్శించర్ల ముత్యాలమ్మ కుంట జగనా తండా కోటయ్య గూడెం తదితర గ్రామాలకు సుమారు 7కిలోమీటర్లు ప్రవహిస్తూ3700 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది, నేరేడుచర్ల పట్టణంలో నడిబొడ్డు నుండి ప్రవహిస్తుంది పట్టణ భాగం వరకు ప్రవహించే ఈ కాలువ కట్టపై అనేకమంది నిర్మాణాలు చేసి నివాసం ఉంటూ చెత్తాచెదారంతో పాటు మలమూత్రాలు కాలువలోకి వచ్చేలా ఏర్పాటు చేసుకోవడంతో కాలువ ఆనవాలు కోల్పోయి నీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు, కాలువలో నీరు సరఫరా కాని సమయంలో నివాసాల నుండి వచ్చి మలమూత్ర విసర్జన డ్రైనేజీ నీరు కాలువలో నిండి ఉండి పందులు దోమలు, స్వైర విహారం చేస్తూ దుర్గంధంతో నిండి ఉండడంతో పరిసర ప్రాంత ప్రజలు నడవలేని దుస్థితి నెలకొంది, సాగునీటి కాలువ మురుగు కాలువగా తయారైంది, ప్రతి సంవత్సరం కాలువలో పూడిక తీసినప్పటికీ వ్యర్థపదార్థాలని కాలువలో ఉన్నయడం వలన నీరు ప్రవహించే సమయంలో తరచూ కాలువ సామర్థం కంటే అధికంగా నేర్పయించి వీధులన్నీ జలమయమైన సంఘటనలు అనేకం ఉన్నాయి, ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనులు పట్టణ ప్రాంతం వదిలివేసి మరమ్మతులు చేపట్టడం వలన ఉపయోగం ఉండదని సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పట్టణ ప్రాంతంలోని కాల్వకు కూడా లైనింగ్ నిర్మిస్తేనే చివరి ప్రాంత రైతులకు సక్రమంగా నీరందుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు,

## అక్రమంగా చేపల పట్టడంపై అధికారుల విచారణ

**గరిడేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలంలో తాళ్ల మల్కాపురంలోని గరుడ సముద్రం చెరువులో అక్రమంగా చేపల పట్టడం పై మత్స్యశాఖ అధికారులు సోమ వారం విచారణ జరిపారు. గురువారం , శుక్రవారం, శనివారం మూడు రోజుల్లో చెరువులో సుమారు ( 150 టన్నుల చాపలు) రెండు కోట్ల విలువ చేసే చేపలు అక్రమంగా పట్టుకున్నారంటూ జిల్లా కలెక్టర్, మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో ఈ విచారణ చేపట్టారు . కాంట్రాక్టు ముసుగులో ఉన్న దళారులు, చెరువు సొసైటీ చైర్మన్ ,సెక్రటరీ, ఉపాధ్యక్షుడు సిండికేట్ గా ఏర్పడి చెరువు సొసైటీ సభ్యుల పొట్ట కొట్టారని చెరువు సొసైటీ పాలకవర్గ సభ్యులు మండప వెంకటేశ్వర్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయంపై జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారి ఉపేందర్ విచారణ చేపట్టారు. తాళ్ల మల్కాపురం గ్రామ పంచాయతీ వద్ద చెరువు సొసైటీ సభ్యులతో విచారించారు. సొసైటీ సభ్యుల నుంచి ఆయన అభిప్రాయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బానోతు బంగ్య , చెరువు సొసైటీ పాలకవర్గ సభ్యులు చెరుకు వెంకటేశ్వర్లు, సివినేని బాలస్వామి పలువురు చెరువు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. మత్స్యశాఖ అధికారి వివరణ : తాళ్ల మల్కాపురం చెరువు సొసైటీ పై విచారణ జరిపిన అధికారి ఉపేందర్ మాట్లాడుతూ చెరువులో చేపలు పట్టేటందుకు మత్స్యశాఖ అనుమతి ఉన్నదని, సొసైటీలో రెండు వర్గాలు ఉండటంతో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారని మరోసారి పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక అందజేస్తానని ఆయన వివరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ

**గరిడేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త :**



మండలంలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ వార్డు సభ్యులు సోమవారం ఉచితంగా అల్పాహారం అందించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఒక నెల పాటు ప్రతిరోజు ఉదయం పూట అల్పాహారం అందించుటకు గ్రామ వార్డు సభ్యులు ఏవీ రెడ్డి ముందుకు వచ్చి తన వితరణను చాటుకున్నారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాత ఏవీ రెడ్డి గారు ముందుకు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. మరుసటి నెలపాటు మాజీ సర్పంచ్ శ్రీ కుకూనూరి అంజయ్య , తరువాత నెలలో 198889 సంవత్సరపు పదవ తరగతి పూర్వం విద్యార్థులు అల్పాహారం అందించుటకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. దాత ఏవీ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారంను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ బచ్చలకూరి శ్రీనుగారు, ఏ ఏ పి సి చైర్మన్ పాశం అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి నిజాముద్దీన్

**హుజూర్ నగర్ రూరల్,జూన్29, ప్రభాతవార్త**

లింగగిరి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి దివంగత నేత ఎండి నిజాముద్దీన్ అని పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డివి), వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి అన్నారు. సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి నిజాముద్దీన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని లింగరి గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రియ శిష్యుడుగా ఉంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన గొప్ప వ్యక్తి నిజాముద్దీన్ అన్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించి వారికి అండగా ఉండేవారని,గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప నాయకుడు నిజాముద్దీన్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మహమ్మద్ సత్తార్, గ్రామ సర్పంచ్ మేడి సుజాత రమణ, ఉప సర్పంచ్ సతీష్,హుజూర్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, మంజీ నాయక్ ,మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.






## సి సి రోడ్డు పనులు ప్రారంభం

**నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం బూరుగుల తండా గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ బానోత్ నాగు నాయక్ సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి లో సహకారంతో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధుల నుండి5 లక్షల మంజూరు కాగా నేడు పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జ్యోతి వార్డ్ నెంబర్ బాలమణి సైదమ్మ రామసేక అధ్యక్షుడు అఖిల్ నాగు సైదా ఈశ్వర్ పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు

**నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు దర్శనమిచ్చారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యం లో ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు చేసి పూల మాలలతో, పూలతో అలంకరించగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసా దాలను అందజేశారు, భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు

## ఆపద అంటే ఆదుకునే మంచి మనసున్న నేత ఉత్తమ్

**పాలకీడు, జూన్ 29, ప్రభాతవార్త**



ఆపద అంటే నేనున్నానని ఆదుకునే మంచి మనసున్న మహానేత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ అన్నారు. పాలకవీడు మండలం అలింగాపురం గ్రామానికి చెందిన బొమ్మన బోయిన నరసయ్య కుమారుడు వసంత్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ 1.50 లక్షలు మంజూరి కాగా సోమవారం లబ్ధిదారుడికి పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నరసయ్య కుమారుడు వసంత్ వెన్నుపూస ఆపరేషన్ కొరకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. ఆసుపత్రి బిల్లులు చెల్లించలేక తనను ఆశ్రయించడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ఆయన సిఫారసుతో ఎల్ఓసి మంజూరీ కాగా అందజేశామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు నరసయ్య తోపాటు మోతిలాల్ మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాలు

**ఆలేరు, జూన్ 29 (ప్రభాతవార్త):**

ఆలేరు పట్టణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సీ ఎస్ ) లిమిటెడ్‌లో అంతర్జాతీయ సహకార వారోత్సవాలు , సహకార మంత్రిత్వ శాఖ స్థాపన దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం వారోత్సవాల జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగ బలోపేతానికి సహకార సంఘాలు వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమాలు, సహకార మంత్రిత్వ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.



వారోత్సవాల్లో భాగంగా మొక్కల నాటడం, సహకార సంఘ సభ్యత్వ నమోదు ప్రత్యేక ప్రచారం, రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు , యువతతో గ్రామస్థాయి ఖిసహకార చౌపాల్‌ఖి నిర్వహించి వారి అభిప్రాయాలు, విజయగాథలను పంచుకోనున్నట్లు వివరించారు. అదేవిధంగా సహకార సంఘాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సెమినార్లు, వాటాదారులతో సంప్రదింపులు, ఉత్తమ పద్ధతులపై వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. సహకార సేవలు, డిజిటల్ కార్యక్రమాల ప్రదర్శనతో పాటు అవగాహన కరపత్రాల పంపిణీ, లబ్ధిదారులకు సేవలు అందజేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు, యువత కోసం క్విజ్, వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సోషల్ మీడియా ద్వారా ఫోటోలు, వీడియోలు, విజయగాథల ప్రచారం చేపట్టి సహకార ఉద్యమాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, డైరెక్టర్ లు కుళ్ళ సిద్ధులు, అరె మల్లేష్, సాగర్ రెడ్డి, దడిగే అంజయ్య, బిసు కృష్ణం రాజు, కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు, కార్యదర్శి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సంజయ్, కార్తీక్, తదితరులు పాల్గొనారు.

# బసంతాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**రాజాపేట జూన్ 29 ప్రభాతవా**

రాజాపేట మండలం బసంతపురం గ్రామములో సోమవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బసంతాపురం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి బసంతపురం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశమై ఈ సమావేశంలో బసంతాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మెండు ఉపేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు గుండ్లపల్లి వినయ్ , గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వడ్లకొండ మహేష్ బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మెండు పూలమ్మ, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్



మెండు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గందమల్ల బాలకృష్ణ గౌడ్, సెక్రటరీ మెండు సాయి కుమార్ రెడ్డి, సహాయ కార్యదర్శి జంగిటి రవికుమార్, కోశాధికారి మెండు మహేందర్ రెడ్డి లను బసంతాపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కు, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ కి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రంగ నరేష్ గౌడ్ కి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్ కి, విట్టల్ నాయక్ కి బసంతాపురం గ్రామ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అధ్యక్ష పదవిని పూర్తి బాధ్యతతో చేపట్టి ఇక ముందు వచ్చే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మన రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అన్ని విధాల కృషి చేస్తామన్నారు.

# ఆలేరు గురుకుల హాస్టల్‌లో దారుణ పరిస్థితులు..

## విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం:

**ఆలేరు, జూన్ 29 (ప్రభాతవార్త):**

ఆలేరు పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల హాస్టల్‌లో నెలకొన్న దారుణ పరిస్థితులు విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడీఎస్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ఉదయ్ ఆరోపించారు. హాస్టల్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, హాస్టల్ సమస్యల నిలయంగా మారిందన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్కడ చూసినా మురికి, దుర్వాసన, నిల్వ నీరు ఉండటంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చర్మ, జీర్ణ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం



ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గురుకుల విద్యపై గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కనీస పారిశుద్ధ్య నిర్వహణ కూడా లేకపోవడం విచారకరమన్నారు. హాస్టళ్లలో పారిశుద్ధ్య కార్మికులను నియమించకపోవడం, అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. హాస్టల్‌లోని మరుగుదొడ్లను వెంటనే శుభ్రం చేయడంతో పాటు శాశ్వత పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, హాస్టల్ పరిసరాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, గురుకుల విద్యాసంస్థల అధికారులు హాస్టల్‌ను స్వయంగా సందర్శించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పిడీఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# చలో ఉప్పల్ భగాయత్

**ఆలేరు, జూన్ 29 (ప్రభాతవార్త):**

తెలంగాణ ఉద్యమకారుల జూలై 2 న ఖిచలో ఉప్పల్ భగాయత్‌ఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సేన నియోజకవర్గ ఇంచార్జి కందాడి మణిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ, . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.28 వేల పెన్షన్, గుర్తింపు కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**రాజాపేట జూన్ 29 ప్రభాతవార్త**

రాజాపేట మండలం చల్లూరు గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ భీమగాని రూప-బాలనర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# కరాటే బాలుకు ఘన సత్కారం

**రాజాపేట జూన్ 29 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన కరాటే బాలు నీరటి బాల నర్సయ్య ను హైదరాబాద్ రాజశ్రీ మ్యూజికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం జయంతి పురస్కరించుకొని రాజశ్రీ మ్యూజికల్ అండ్ కల్చర్ అసోసియేషన్ వారు హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో కరాటే బాలుని శాలువాతో పాటు బాలసుబ్రమణ్యం చిత్రపటాన్ని ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారికి కరాటే బాలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# వానలు కురవాలంటూ పెరిక కుల మహిళల ప్రత్యేక పూజలు



**రాజాపేట జూన్ 29 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరికకుల మహిళలు వానలు కురవాలని వేడుకుంటూ బతుకమ్మ ఆటలు ఆడారు. బిందెలు నీళ్ల పోసి వేప కొమ్మలు ఏర్పాటు చేసి కూడలిలో కార్యక్రమం నిర్వహించారు. వేరుకకుల మహిళలు వానలు కురవాలని రైతులు ప్రజల కష్టాలు తీర్చాలని పాటలు పాడారు అనంతరం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వాన లు లేకపోతే జరిగే కష్టనష్టాలను పాటల రూపంలో మహిళలు తెలిపారు.

# కాల్వాపల్లి మదర్ డైరీ చైర్మన్‌గా శ్రీశైలం.

**రాజాపేట, జూన్ 29 ప్రభాతవార్త**

రాజాపేట మండలం కాల్వపల్లి మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ గా గుంటి శ్రీశైలం 9వసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ను డైరెక్టర్లు పాడి రైతులు గ్రామస్తులు సన్మానించి అభినందించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. చైర్మన్గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీనివాస పవర్లూమ్స్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**రాజాపేట, జూన్ 29 ప్రభాతవా**



రాజాపేట శ్రీనివాస పవర్లూమ్స్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదల చేశారు. ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్ పవర్లూమ్స్ సొసైటీ సభ్యుల సంవత్సరంలో విడుదల చేసి నియమావళి వివరించారు. రాజపేట పద్మశాలి సంఘం ఆవరణలో శ్రీనివాస పవర్లూమ్స్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్ విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ నామినేషన్లు జులై రెండు నుండి నాలుగు వరకు, నామినేషన్ల వెరిఫికేషన్ ఐదవ తేదీన, ఆరవ తేదీన నామినేషన్ల ఉపసంహారణ, అదేరోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులకు సింబల్స్ ఇవ్వడం, పదవ తేదీన పోలింగ్, అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలియజేశారు, ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్ పదవులు ఉంటాయని ఇందులో మహిళలు రెండు జనరల్ 7 ఉంటాయని తెలియజేశారు. ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులు ఉంటాయని ఎన్నికల అధికారి తెలియజేశారు, ఎన్నికల అనంతరం మూడు రోజుల్లో చైర్మన్, నలుగురిని ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక ఉంటుందని ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఆడేపు లక్ష్మీనారాయణ, అడేపు శ్రీశైలం, ఆడెపు పాండరి, అడేపు శేఖర్, అడేపు గణేష్, సకినాల చిరంజీవులు, పోట్టబత్తిని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భూ పోరాటానికి పెద్ద ఎత్తున తరలిరండి

## తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్

**తిరుమలగిరి జూన్ 29 ప్రభాత వార్త.**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమకారుల భూ పోరాటాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి లో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వారు విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 250 గజాల స్థలాన్ని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను తీవ్రంగా నిండా ముంచిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్ తో హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్‌లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు సామ అంజిరెడ్డి సంకేపల్లి రఘునందన్ రెడ్డి తెలంగాణ ఉద్యమనాయకులు పెరుమాళ్ళ రాజేష్, నాయిని మహేష్ యాదవ్, ఎర్రగొల్లలింగన్న, వెలుపుల వీరనారి, ఏపూరి నరేష్, పాక సోమయ్య, వెలపుల రాములు, యాళ్లముల మహేష్, దేవాంజి,యర్ర మొగిలి, నరేష్ బందెల కరుణ, యర్ర జ్యోతి శ్రీలత క తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్యాపేట, జూన్ 29:**

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వానాకాలం వనమహోత్సవం లక్ష్యాలను ప్రతి శాఖ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి మొక్కల నాటకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించడంలో మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు పోలీసు శాఖ చేసిన కృషిని ఆయన అభినందించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో డ్రగ్స్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతపై సంక్షేమ హాస్టళ్ల, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ రహదారి65తో పాటు కూడకూడ రోడ్డులో పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని పేర్కొంటూ, సంబంధిత కాంట్రాక్టర్లకు ఎన్‌హెచ్65 అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు నోటీసులు జారీ చేయాలని సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాత పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, కొత్తగా వచ్చే దరఖాస్తులను వెంటనే నమోదు చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 98 దరఖాస్తులు అందాయి. వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 53, డీడబ్ల్యూఓకు 9, డీఈఓకు 5, డీపీఓకు 3, మిగిలిన 28 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవి అని కలెక్టర్ తెలిపారు. వాటిని పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు పంపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజు, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జడ్పీ సీఈఓ శిరీష, డీఎంహెచ్‌వో వెంకటరమణ, పీడీ హౌసింగ్ సిద్ధార్థ్, సీపీఓ కిషన్ నాయక్, డీఈఓ అశోక్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి మాస కల్యాణ మహోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 29**




ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయపల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం – శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామివారి మాస కల్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి–రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో,కార్యనిర్వహణాధికారి రుద్ర వెంకటేశం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

## రోస్టర్ అమలు చేయకుండా మాదిగల ఉద్యోగాలు పక్కదారి పట్టించారు

**నార్కెట్ పల్లి ప్రభాకర్ జూన్ 29**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ నిబంధనలు, ఎస్సీ వర్గీకరణ అమలు కాలేదని ఆరోపిస్తూ ఎంజీయూఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ (మాదిగ) విశ్వవిద్యాలయం ఎస్సీ–ఎస్టీ సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రేమ్ సాగర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ, ఎస్సీ మాదిగ ..(గ్రూప్–2) వర్గానికి రోస్టర్ ప్రకారం కేటాయించాల్సిన ఉద్యోగాలను అదే వర్గానికి ఇవ్వకుండా ఇతర వర్గాలకు కేటాయించడం వల్ల మాదిగలకు రావాల్సిన ఉపాధి అవకాశాలు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన నియామకాలు రోస్టర్ విధానం, ఎస్సీ వర్గీకరణ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగాయని పేర్కొంటూ, నియామకాలపై సమగ్ర విచారణ జరిపి ఎస్సీ మాదిగలకు కేటాయించిన ఉద్యోగాలను వారికే కేటాయించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సీ–ఎస్టీ సెల్‌ను కోరారు.సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ హక్కులను పరిరక్షించేలా విశ్వవిద్యాలయం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వీరి వెంట యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నాయకులు సిద్ధు తదితరులు ఉన్నారు.



## సూర్యాపేట వార్త



## ప్రజలకు హెల్త్ పరంగా సేవలందించిన జలగం

**తిరుమలగిరి జూన్ 29 ప్రభాతవార్త.**



హనుమకొండ లోని గ్రీన్ గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్టిక్ హెల్త్ క్యాంప్ చైర్ పర్సన్ గా సేవలందించిన లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ కూ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఆర్య చేతులమీదుగా డిస్టిక్ ఎక్సలెంట్ లీడర్షిప్ అండ్ సర్వీసెస్ అవార్డును ప్రదానం చేశారు మరియు మంద పద్మా రెడ్డికి మరియు డాక్టర్ మురళీధర్ కు ఈ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్ డాక్టర్ రమేష్ నాయక్ లైన్ సుందర్ లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు లయన్ అయిత శ్రీనివాస్ లయన్ డాక్టర్ పూర్ణ చందర్ లైన్ చింతకింది మురళి తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం హనుమకొండ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

**తుంగతుర్తి . జూన్ 29. ప్రభాతవార్త.**



నియోజకవర్గకేంద్రం నుండి గతంలో నడిచినటువంటి ఖమ్మం హనుమకొండ బస్సులను పునరుద్ధరించాలని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా కోరారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో మేనేజర్ సునీత కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రం నుండి వైద్య సేవల కోసం ఎక్కువగా ప్రజలు ఖమ్మం, వరంగల్, హనుమకొండ వెళ్తుంటారు కాబట్టి ఈ రెండు బస్సులను పునరుద్ధరించాలని కోరారు.

## తిరుమలగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి సన్మానం



**తిరుమలగిరి జూన్ 29 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తిరుమలగిరి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తునికి పాటి రాంబాబు ను జన్మదిన సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించిన మిత్రులు. మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్ విశ్రాంత ఉద్యోగులు కందుకూరు కృష్ణమాచారి పత్రిక విలేకరులు కొమ్మిడి సుధీర్ రెడ్డి సురుగురు శ్రీనివాస్ పాల్గొన్నారు




# దేశ సేవ చేయడానికి విద్యార్థులను తయారు చేయడం గొప్ప విషయం

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..... డిఫెన్స్ అకాడమీ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న: ఎమ్మెల్యే బొమ్మలరామారం మండలానికి నాలుగు లైన్ల రోడ్డు కృషి చేస్తా..**

**.... బొమ్మలరామారం జూన్ 29 ప్రభాతవార్త:**

దేశ సేవ చేయడానికి విద్యార్థులను తయారు చేయడం గొప్ప విషయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో ఉన్న హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ కొర్రె రాజ్ కుమార్ అధ్యక్షత జరిగిన ప్రెస్సేజ్ డే కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ డాక్టర్ కొర్రె రాజకుమార్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని సదుద్దేశంతో దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో ఒక కర్మాగారాన్ని ఏర్పాటు చేసి దేశ సేవకు విద్యార్థులు తయారు చేయడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. చాలా ఉన్నత వ్యక్తులు వ్యాపారం కోసం విద్యాసంస్థలు నడుపుతూ వాళ్ళని నాన్న హింసలకు గురిచేసి అధిక ఫీజులు వసూలు చేసి పబ్బం గడుపుకుంటారని కళాశాల చైర్మన్ ధనార్జన దేయంగా పెట్టుకోకుండా విద్యార్థులను దేశ సేవతో పాటు శారీర దృఢత్వం ఆత్మవిశ్వాసం వంటి వాటిని నేర్పడం గొప్ప విషయం అని కొనియాడారు ప్రభుత్వం తరఫున కాలేజీకి సంబంధించినటువంటి విషయాలలో ఎలాంటి అవసరమైన అడ్డంకులు లేకుండా చూస్తానని ఆయన అన్నారు. బొమ్మలరామారం మండలం హైదరాబాద్ కు కూతపేట దూరంలో ఉంటుందని దీన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు. కీసర నుండి యాదగిరిగుట్ట వరకు నాలుగు లైన్ల రోడ్ల కోసం ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళ భరణం మాట్లాడుతూ. తరచూ ఈ కాలేజీ సంబంధించిన అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని ఇక్కడ వాతావరణం సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని కళాశాల



యాజమాన్యం చైర్మన్ డాక్టర్ కొర్రె రాజ్ కుమార్ విద్యార్థులను సొంత పిల్లల చూసుకోవడం గొప్ప విషయం అని వారిని అన్ని విధాల కోచింగ్ ఇవ్వడం గొప్ప విషయం అని కొనియాడారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రాజకుమార్ విజయంలో పాటు ఆయన అన్ని విషయాలలో తోడుండి ముందు తీసుకెళ్తున్న అతని భార్య గొర్రె శ్రీలేఖ కళాశాల డైరెక్టర్ గా కొనసాగుతూ ఆయన విజయాలతో ఉండడం గొప్ప విషయం అని కొనియాడారు... అనంతరం విద్యార్థులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్థమడుగు రాజేష్ పైలెట్. సహకార సంఘం చైర్మన్ గుదే బాల నరసింహ. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చీర సత్యనారాయణ. మండలపురం సర్పంచ్ల అధ్యక్షులు దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి. సీనియర్ పాత్రికేయులు చిలివేరు రాజ మల్లారెడ్డి. రంగాపూర్ సర్పంచ్ యంజాల సరస్వతి. కాంగ్రెస్ పార్టీ మహిళా సంగం నాయకురాలు యంజాల కళ. పుష్పారెడ్డి. ధీరవాత సునీత. కాంగ్రెస్ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు....

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

**బొమ్మలరామారం జూన్ 29 ప్రభాతవార్త :**

బొమ్మలరామారం మండల కేంద్రంతో పాటు మల్యాల ధర్మరెడ్డిగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం శ్రీకరం చుట్టారు ఈ సందర్భంగా మండల కేంద్రం నుండి గట్టు మైసమ్మ ఆలయం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మాల్యాల గ్రామం నుండి బొమ్మలరామారం మండల కేంద్రం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అలాగే మాల్యాల గ్రామం నుండి ధర్మరెడ్డిగూడెం గ్రామం వరకు నూతనంగా నిర్మించిన బీటీ రహదారిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు అనంతరం నిర్వహించిన సమావేశంలో బీర్ల అయిలయ్య



మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేదు

**అధికారులకు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

జిల్లాలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, వాటి ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారు నికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణతో పనులను వేగవంతం చేయాలని, ఏ పథకం అమలులోనూ నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల మంజూరీ, భౌతిక పురోగతి, విలేజ్ ఆర్గనైజేషన్ అసోసియేషన్ భవనాల నిర్మాణం, వన మహోత్సవం కార్యక్రమంలో గుంతల తవ్వకం, మొక్కల నాటకం, స్వచ్ఛ భారత్ మిషన్ కింద డ్రెయిన్‌లు, సోక్‌పిట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల చెల్లింపులు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ,పీఎంకేఎస్‌వై-2.0 వంటి పథకాల అమలు తీరును సవివరంగా పరిశీలించారు. శాఖల వారీగా లక్ష్యాలు, పురోగతి వివరాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో తరచూ పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు ప్రభుత్వ



పథకాల ప్రయోజనాలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో శాఖల మధ్య సమన్వయం కీలకమని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, జూలై 1 నుంచి ప్రారంభమయ్యే వీబీజీ రామ్‌జీ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు, ఎంఎస్‌వోలు, డిప్యూటీ ఈఈలు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈఈలు, డీఎల్‌పీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, హౌసింగ్ శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**తిరుమలగిరి జూన్ 29 ప్రభాతవార్త.**

తిరుమలగిరి చేనేత సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు అందులో భాగంగా సంబంధిత అధికారిణి దాచేపల్లి ఇందిరా దేవి సంఘం చేనేత సహకార సంఘ భవనంలో సభ్యుల సమక్షంలో నోటిఫికేషన్ విడుదల చేశారు వచ్చే నెల 2,3,4 తేదీలలో నామినేషన్ల స్వీకరణ,5న స్క్రూటీ, 6న ఉపసంహరణ,10 న ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భారత సోమయ్య,గజ్జెల ఉపేందర్,వంగరి బ్రహ్మం,మద్దూరి వెంకన్న,ఏల శ్రీనివాస్, వంగరి సోమయ్య, ఏలే అంజయ్య,వంగరి సోమకృష్ణ, కోక్కుల సోమనరసయ్య, మామిడాల వెంకన్న, చింతకింది సోమనారాయణ, యాదగిరి స్వామి, సుంచు వెంకన్న, ఎనగందుల రవి,మద్దూరి వెంకటయ్య,కస్తూరి శశిరేఖ, అనసూర్యా,గీత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి**

**భువనగిరి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి కోరారు. సోమవారం భువనగిరి మండలం బాలంపల్లి ప్రాథమిక పాఠశాలను పున ప్రారంభించి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్, సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణ, మండల విద్యాధికారి రంగరాజన్, ప్రధానోపాధ్యాయులు అండాలు, వార్డు సభ్యులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేయాలి

**చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త**

వీబీజీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జూలై 1న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. సోమవారం చిట్యాలలో జరిగిన సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు గ్రామీణ పేదల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఆరూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల కు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**నేరేడుచర్ల జున్ 29 ప్రభాతవార్త**




చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు, సోమవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో తెలంగాణ మహిళా సమాఖ్య మండలం మహాసభకు ముఖ్య అతిథిగాపాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళలకు ఒక సంఘం ఉండాలని ఆలోచన చేసి ఏర్పాటు చేసిన మొట్టమొదటి సంఘం భారత జాతీయ మహిళా సమాఖ్య అని అందులో ఎందరో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన ప్రఖ్యాత తెలంగాణ పోరాటంలో పాల్గొన్న మహిళలకు నెలవైందని పేర్కొన్నారు స్థానిక సంస్థల్లో మహిళా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారిపట్ల ఎవరూ ఎత్తను చేయరాదని మహిళలు స్వేచ్ఛగా పరిపాలన కొనసాగిస్థారన్న విషయాన్ని గమనించాలన్నారు, ఈ సమావేశంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉత్పతల కోటమ్మ, ఏ లక్ష్మీ , మండల గౌరవాధ్యక్షురాలు రావిరాల భ్రమరాంబ కోటమ్మ,, మంగ, నారాయణమ్మ, పల్లవి పాల్గొన్నారు

## శ్రీ స్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెర్వు, జూన్ 29, ప్రభాతవా ర్త**

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు బిళ్వఅర్చనలు, మంగళ హారతులు, వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ గోదా భూనీళాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి అభిషేక ములు, అమ్మవార్లకు కుంకుమార్చనలు, మంగళహారతులు, గుడిసేవలు, శాస్త్రోక్తంగా జరిగాయి. మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, గోమాతలకు ప్రత్యేక పూజలు, పల్లకి సేవలు వైభవంగా జరిగాయి. మండలములోని అన్ని దేవాలయములలో ఏరువాక పౌర్ణమి అభిషేకములు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి. కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, నరగిరినాదుని నర్సింహాచార్యులు, రంగ భట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్ జల్ సంచయ్ జన్ భాగీదారిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :**

జల శక్తి అభియాన్ - జల్ సంచయ్ జన భాగీదారి కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. మనోహర్ తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు జూన్ 30, జూలై 1 తేదీల్లో మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కళాజాత బృందం ద్వారా మాట, పాటల రూపంలో జల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల పరిరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జూన్ 30న ఉదయం 10 గంటలకు వెలిమినేడు, ఉదయం 11 గంటలకు గుండ్రాంపల్లి, మధ్యాహ్నం 2 గంటలకు పెద్దకాపర్తి, మధ్యాహ్నం 3 గంటలకు చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూలై 1న ఉదయం 10 గంటలకు వట్టిమర్తి, ఉదయం 11 గంటలకు చిట్యాల, మధ్యాహ్నం 2 గంటలకు నేరడ, మధ్యాహ్నం 3 గంటలకు ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్ణీత సమయంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అసంపూర్తి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

### : అఖిలపక్ష కమిటీ డిమాండ్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జూన్ 29** నార్కట్‌పల్లి మండల కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. టీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, టీడీపీ, భీమ్ ఆర్మీ, మాల మహానాడు తదితర రాజకీయ, ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా నార్కట్‌పల్లి మండలం లో రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగలేదని విమర్శించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత మండలంలోనే రోడ్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రెడ్డయ్య కంపెనీ నుంచి లారీ సంఘం వరకు ఉన్న రోడ్డును పక్కల తవ్వి గుంతలమయం చేశారని, కామినేని జంక్షన్ నుంచి సన్‌షైన్ కాలనీ వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, అనంతరం పనులను పూర్తి చేయకుండా వదిలేశారని విమర్శించారు. నల్గొండ చౌరస్తాలో గత కొంతకాలంగా వరుస ప్రమాదాలు చోటుచేసుకుని ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, రోడ్లపై గుంతల కారణంగా పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని పేర్కొన్నారు. దుమ్ము, ధూళి కారణంగా స్థానిక వ్యాపారులు, ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. చిరుమర్తి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వెంపటి శ్రీనివాస్, టీడీపీ జిల్లా నాయకుడు లింగాల యాదయ్య, భీమ్ ఆర్మీ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి నాగరాజ్, టీఆర్ఎస్ నాయకులు చిరుమర్తి ఉపేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లి పరమేష్, మాజీ ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ సభ్యుడు వాజిద్, ఎస్సీ సెల్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిరుమర్తి సైదులు, సీపీఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, జిల్లా మహిళా నాయకురాలు జాల యాదమ్మ, టీడీపీ జిల్లా నాయకులు చింతా లక్ష్మణ్, బొబ్బిలి మల్లేష్, బిజెపి నాయకులు పాలకుర్తి రమేష్, నోముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూరులో విషాదం..

### భారీ వర్షానికి కూలిన ఇల్లు..

### రోడ్డున పడ్డ నిరుపేద వంట మాస్టర్ కుటుంబం..



**కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త,** ఆ నిరుపేద కుటుంబాన్ని విధి వరుసగా దెబ్బతీస్తోంది. ఏడాది క్రితం ఇంటి ఇల్లాలు దూరమై పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి, నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం మరింత కోలు కోలేని దెబ్బ తీసింది. కట్టంగూరు మండల కేంద్రంలోని ఐదో వార్డు (కోట మైసమ్మ బజార్)లో నివాసముంటున్న పల్లె సత్తయ్య ఇల్లు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన వర్షానికి పూర్తిగా తడిసి, ఒక్కసారిగా కూలి పోయింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్న సత్తయ్య, ఆయన కుమారుడు పల్లె గోపి తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నప్పటికీ, నిలువ నీడ కోల్పోయి ప్రస్తుతం రోడ్డున పడ్డారు. విధి ఆడిన వింత నాటకం.. కన్నీటి గాథ..పల్లె సత్తయ్య వృత్తిరీత్యా వంట మాస్టర్‌గా పనిచేస్తూ వస్తున్న ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. అయితే, గత ఏడాది ఆయన భార్య అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్య వియోగంతో సత్తయ్య మానసికంగా ఎంతో కుంగిపోయాడు. తోడు కోల్పోయిన సత్తయ్య, ఆయన కుమారుడు గోపి



ఇద్దరే ఆ ఇంట్లో ఒంటరిగా జీవిస్తున్నారు. ప్రస్తుతం సరైన ఉపాధి లేకపోవడం, ఆదాయం పూర్తిగా తగ్గిపోవడంతో ఆర్థికంగా ఆ కుటుంబం చితికి పోయింది. ఈ దీన స్థితిలో ఉన్న వారికి, ఉన్న ఒక్క ఆసరా అయిన ఇల్లు కూడా కూలిపోవడంతో వారి పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. భార్య పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నాం.. ఇప్పుడు ఉన్న ఇల్లు కూడా కూలిపోయి రోడ్డున పడ్డాం. మమ్మల్ని ఆదుకునే నాథుడే లేడు అంటూ సత్తయ్య కన్నీరుమున్నీరవు తున్న తీరు స్థానికులను సైతం కలచి వేస్తోంది. కూలిపోయిన ఇంటిని నిర్మించుకునే స్తోమత ఆ కుటుంబానికి ఏమాత్రం లేదు. మానవతా దృక్పథంతో ఆలోచించి, సమాజంలోని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లేదా వస్తు రూపంలో సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా ఈ కుటుంబ పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నివాసం కోల్పోయిన సత్తయ్య కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఆర్థిక భద్రత కోసం సత్తయ్యకు ప్రభుత్వ పెన్షన్ సౌకర్యం కల్పించి, సత్తయ్య, గోపి లకు తిరిగి వాళ్ళ కాలీపై వారు నిలబడేందుకు, చిన్న వ్యాపారం పెట్టుకునేలా ప్రభుత్వ పక్షాన రాయితీతో కూడిన రుణాలు అందించాలని, కష్టాల్లో ఉన్న ఈ నిరుపేద వంట మాస్టర్ కుటుంబాన్ని మానవీయ కోణంలో ఆలోచించి, అటు అధికారులు, ఇటు దాతలు సంపూర్ణంగా ఆదుకోవాలని కట్టంగూర్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాటే.....ఆయుధం

**గరిడేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త :**



పార్టీ ఆయుధంగా మార్చి ప్రజల హక్కుల కోసం పోరాడిన కళాకారుడు సాయిచంద్ వర్ధంతిని సోమవారం గరిడేపల్లి లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు ప్రముఖ కళాకారుడు వేద సాయిచంద్ తన పాటలను ఆయుధంగా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని హుజూర్నగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. సాయిచంద్ వర్ధంతి సందర్భంగా కల్మలచెరువు క్రాస్ రోడ్డు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిచంద్ తన పాటలతో తెలంగాణ సమాజంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాలన్నారు. నేటికీ సాయిచంద్ పాటలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా మార్మోగుతూనే ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, తక్కెళ్ళ నాగార్జున, పాండు నాయక్, నాగరాజు, సైదులు, సుదర్శన్, తావూరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా ఏరువాక అరకల పండుగ

**మేళ్ళచెర్వు, జూన్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో ఏపలమాధారం, రేవూరు, రామాపురం, కందిబండతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులంతా వెనుకటినుండి వస్తున్న ఆచార సాంప్రదాయం ప్రకారంగా అరకల పండుగను భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ప్రతి రైతు కుటుంబములో వారికున్న ఎద్దులను, కోడే గిత్తలను నీటితో పరిశుభ్రపరిచి పసుపు కుంకుమ బొట్లు పెట్టి వాటిపై రాముడు, కృష్ణుడు అను పలు పేర్లను వ్రాసి గంటలను అలంకరించి మేళ్ళతాళములతో, డపుకు చప్పుళ్లతో ఏరువాకా సాగారో అన్నో రైతన్నా... అనే జానపద గ్రామీణ పాటలతో పుర విధులను అరకల ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అరకలతో రైతులంతా అరకల గణపతి స్వామి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. పంటలు పుష్కలంగా పండాలని, పాడి పుష్కలంగా లభించాలని, పాడి పంటలను నిండుగా ప్రసాదించమని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో రైతుల కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పీ నరసింహ**

**.సూర్యాపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బాధితుల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను నేరుగా విన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు తమ వ్యక్తిగత, న్యాయపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీకి సమర్పించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా చట్టబద్ధంగా విచారించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బాధితుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం



ఉండరాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# నేడు స్వర్ణగిరి లో జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు

**భువనగిరి రూరల్ జూన్ 29 ప్రభాతవార్త**
భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసం , జ్యేష్ఠా నక్షత్రాన్ని పురస్కరించుకుని నేడు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు మంగళవారం108 కలశములతో జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించ నున్నారు. జ్యేష్ఠ మాసం, జ్యేష్ఠా నక్షత్ర యోగంలో నిర్వహించే ఈ విశిష్ట సేవలో స్వామివారికి తిరు మంజనాభిషేకం నిర్వహించిన అనంతరం ప్రత్యేక అర్చనలు , మంగళహారతి సమర్పించబడుతుంది. ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకునే భక్తులకు సకల గ్రహ దోషాలు,శత్రు బాధలు,దుష్ట శక్తుల



ప్రభావాలు తొలగి,ఆయురారోగ్యాలుతో పాటు సర్వ శుభఫలితాలు సిద్ధిస్తాయని ఆగమ పురాణాలు విశదీకరిస్తున్నాయి. ఈ సందర్భంగా జ్యేష్ఠాభిషేక సేవలో పాల్గొనదలచిన భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దివ్య అను గ్రహాన్ని పొందాలని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు.

# ఉపాధి హామీ ఊపిరాడట్లేదు

**లేబర్ బడ్జెట్‌లో భారీ కోతలు.. నేటితో ముగియనున్న ప్రస్తుత బడ్జెట్.. జిల్లాకు కేవలం 9.87 లక్షల పని దినాలే.. గ్రామీణ జీవనాధారంపై తీవ్ర ప్రభావం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**
గ్రామీణ పేదలకు ఆకలి నుంచి ఉపశమనం కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) యాదాద్రి భువనగిరి జిల్లాలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకప్పుడు గ్రామాల్లో వలసలను అరికట్టి, వ్యవసాయ పనులు లేని కాలంలో లక్షలాది మంది కూలీలకు జీవనాధారంగా నిలిచిన ఈ పథకం ఇప్పుడు లేబర్ బడ్జెట్ కోతలు, పని దినాల తగ్గింపు, నిధుల కొరత, వేతనాల జాప్యం, సాంకేతిక నిబంధనల భారంతో కుదేలవుతోంది. రేపటితో లేబర్ బడ్జెట్ ముగియనున్న నేపథ్యంలో 202627 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు కేవలం 9.87 లక్షల పని దినాలు మాత్రమే కేటాయించడం ఉపాధి కూలీలు, ప్రజాసంఘాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. జిల్లాలో ప్రస్తుతం 1,43,238 జాబ్ కార్డులు ఉండగా, వాటి పరిధిలో 2,62,454 మంది నమోదిత కూలీలు ఉన్నారు. వీరిలో అధిక శాతం మంది భూమిలేని వ్యవసాయ కార్మికులు, మహిళలు, దళితులు, గిరిజనులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, చిన్న రైతులు ఉన్నారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఈ పథకం ద్వారానే కుటుంబాలను పోషించుకుంటున్న వేలాది మంది ఇప్పుడు పని లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఐదేళ్లలో 25 లక్షల పని దినాల కోత..**

. జిల్లాకు కేటాయించిన లేబర్ బడ్జెట్ గణాంకాలు చూస్తే ఉపాధి హామీ పరిస్థితి ఎంత దారుణంగా మారిందో స్పష్టమవుతోంది. 202122లో జిల్లాకు 34.51 లక్షల పని దినాలు కేటాయించగా, 202223లో 28.06 లక్షలు, 202324లో 25.44 లక్షలు, 202425లో 27.49 లక్షలు, 202526లో 19.88 లక్షలు మాత్రమే లభించాయి. ఇప్పుడు 202627 సంవత్సరానికి కేవలం 9.87 లక్షల పని దినాలకే పరిమితం చేయడం జిల్లాలో ఉపాధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఐదేళ్లలో దాదాపు 25 లక్షల పని దినాలు తగ్గిపోవడం గ్రామీణ జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపనుంది.

**100 రోజుల హామీ అమలు కాని పరిస్థితి..**

.చట్టపరంగా ప్రతి జాబ్ కార్డు కుటుంబానికి ఏడాదికి 100 రోజుల ఉపాధి కల్పించాల్సి ఉన్నప్పటికీ జిల్లాలో వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. అనేక గ్రామాల్లో కుటుంబాలకు 20 నుంచి 40 రోజుల మధ్యే పని లభిస్తోంది. కొన్ని గ్రామాల్లో 15 నుంచి 25 రోజులకే పరిమితమవుతోందని కూలీలు చెబుతున్నారు. దీంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వలసల బాట పడుతున్న కూలీలు..**

వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత ఉపాధి హామీ పనులు దొరక్కపోవడంతో జిల్లాలోని అనేక మండలాల నుంచి యువకులు, మహిళలు హైదరాబాద్,వరంగల్, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో తక్కువ వేతనాలకు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గితే వలసలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు.

**మహిళా కూలీలకు పెద్ద దెబ్బ..**

ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం అత్యధికంగా ఉంటుంది. గ్రామాల్లోనే పని దొరకడం వల్ల కుటుంబ బాధ్యతలతో పాటు ఆదాయం కూడా పొందగలుగుతున్నారు. ప్రస్తుతం పని దినాలు తగ్గిపోవడంతో మహిళల ఆదాయం పడిపోయింది. స్వయం సహాయక సంఘాల రుణాల చెల్లింపులు కూడా ఆలస్యమవుతున్నాయి. అనేక కుటుంబాల్లో మహిళలే ప్రధాన సంపాదనదారులుగా ఉండటంతో వారి ఆదాయం తగ్గడం కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చుతోంది.

**గ్రామీణాభివృద్ధికి వెన్నెముకగా ఉపాధి హామీ..**

. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో గ్రామీణాభివృద్ధి పనులు పెద్దఎత్తున సాగుతున్నాయి. ప్రస్తుతం 474 పశువుల షెడ్లు, 35 గొర్రెల షెడ్లు, 70 గడ్డి పెంపకం యూనిట్లు, 39 పాఠశాల మరుగుదొడ్లు, 95 నాడెప్ వర్మీ కంపోస్ట్ యూనిట్లు, 48 పౌల్ట్రీ షెడ్లు, 24 కిచెన్ షెడ్లు, 2,566 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద 1,785 పనులు కొనసాగుతున్నాయి. ఇవే కాకుండా చెరువుల పూడికతీత, చెక్‌డ్యాంలు, కాలువల పునరుద్ధరణ, ఫార్మ్‌పాండ్లు, వర్షపు నీటి సంరక్షణ, గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల ప్రహరీ గోడలు, శ్మశానవాటికల అభివృద్ధి, మొక్కల పెంపకం వంటి పనులు కూడా ఈ పథకం ద్వారా అమలవుతున్నాయి. పని దినాలు తగ్గిపోతే ఈ అభివృద్ధి పనులు కూడా మందగించే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు.

**వ్యవసాయాని రంగానికిదెబ్బ...**

ఉపాధి హామీ ద్వారా చేపట్టే చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, ఫార్మ్‌పాండ్లు, చెక్‌డ్యాంలు, భూసార పరిరక్షణ పనులు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇవి తగ్గిపోతే భూగర్భ జలాలు, సాగునీటి లభ్యతపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. సాంకేతిక నిబంధనలతో ఇబ్బందులు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు, బయోమెట్రిక్ విధానం, జియోట్యాగింగ్, ఆన్‌లైన్ కొలతలు వంటి నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఏర్పడి హాజరు నమోదు కాకపోవడం, వేతనాలు నిలిచిపోవడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతున్నాయి. అధికారులు ఆమోదం ఇవ్వడంలో ఆలస్యం కావడం వల్ల పనులు ప్రారంభం కావడానికి కూడా సమయం పడుతోంది.

**వేతనాల జాప్యంతో అప్పుల బారిన కూలీలు**

.... పని చేసిన 15 రోజుల్లో వేతనం చెల్లించాలనే నిబంధన ఉన్నప్పటికీ చాలా సందర్భాల్లో మూడు నుంచి నాలుగు వారాలు, కొన్నిసార్లు నెల రోజుల వరకు కూడా ఆలస్యం అవుతోందని కూలీలు చెబుతున్నారు. దీంతో నిత్యావసరాల కోసం అధిక వడ్డీకి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని, బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతితో కలిసి కేజీబీవీ ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పాఠశాలల్లో ఇంకా పూర్తికాని పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని, ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్యం, కాంపౌండ్ వాల్స్ వంటి మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోపాలు కనిపించిన వెంటనే వాటిని సరిచేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాల ఆవరణలో వీధి కుక్కలు సంచరించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థినుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. నిర్మాణ, మరమ్మతు పనుల నాణ్యతలో రాజీపడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్, పనుల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కేజీబీవీలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి,సంబంధిత శాఖల అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీలు

**మిర్యాలగూడ, జూన్ 29 ప్రభాతవా ర్త**



నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, దయాగ్నస్టిక్ సెంటర్ లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ హెచ్చరించారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాల గూడ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లపై వైద్యారోగ్య శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లు, దయాగ్నస్టిక్ సెంటర్లే లక్ష్యంగా డీఎం అండ్ హెచ్ఓ రాహుల్, ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన పలు ఆసుపత్రులపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండానే వైద్య సేవలు అందిస్తున్న 30 ప్రైవేట్ ఆసుపత్రులను గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, భద్రతా ప్రమాణాలుపాటించకుండా భవనాల సెల్లార్లలో నిర్వహిస్తున్న రెండు ప్రముఖ దయాగ్నస్టిక్ సెంటర్లను అధికారులు అక్కడికక్కడే సీజ్ చేశారు. సెల్లార్లలో ల్యాబ్‌లు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని, రోగుల భద్రతకు ముప్పు కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని డిఎంహెచ్ఓ రాహుల్ స్పష్టం చేశారు. కొద్దిరోజుల క్రితమే మిర్యాలగూడలోని ఓ ప్రముఖ నర్సింగ్ హోమ్ లో నిబంధనలకు విరుద్ధంగా గర్భస్రావాలు చేస్తున్నారన్న సమాచారంతో జిల్లా వైద్యాధికారి రాహుల్ ఆకస్మిక తనిఖీ చేసిన సంగతి విధితమే కాగా మూడు రోజుల వ్యవధిలోనే తిరిగి ప్రైవేట్ ఆస్పత్రులపై దాడులు చేశారు.గతంలో అప్పటి జిల్లా వైద్యాధికారి హడావిడి తనిఖీలు చేసి ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కేవలం తనిఖీలు నెలవారి మామూళ్లు మాట్లాడుకునేందుకే అనే ఆరోపణలు ప్రజలు నుండి వ్యక్తమయ్యాయి. ఈసారైనా అక్రమాలను కట్టడి చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారో అనేది కొద్ది రోజుల్లోనే స్పష్టం కానుంది. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ , పలువురు వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.